# THE PROPHETIC ROLE OF NOAH
(Telugu)

# విశ్వగురువుగా
మహాఋషి
# మనువు పాత్ర


మూలం
మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం
ఎం.డి. గౌస్ మౌర్య




THE PROPHETIC ROLE OF NOAH

(Telugu)

# మహా ఋషి మనువు

మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం

ఎం.డి. గౌస్ మౌర్య

Telugu Translation by
**MD GOUSE MOURYA**
Contact:9533413339

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
**Contact : 9394003049, 9573522690**

# Contents


ప్రవక్తగా మనువు పాత్ర ........................................ 1
ఖురాను బోధన ........................................ 2
బైబిల్ బోధన ........................................ 5
సమీక్ష ........................................ 8
మనువు నావా వ్యవహారం ........................................ 11
నావ - తుఫానుల విధానం ........................................ 12
మనువు గాథ ........................................ 12
బైబిల్, ఖురానుల వ్యత్యాసం. ........................................ 13
మనువు నావ ........................................ 15
ప్రవక్త మనువుకు చెందిన చారిత్రక నావ ........................................ 17
దేవుని ప్రణాళికకు చారిత్రక ఆధారాలు ........................................ 18
భౌగోళిక ఆధారాలు ........................................ 19
చారిత్రక పాఠము ........................................ 21
చరిత్ర పాఠ్యాంశం ........................................ 22
16. మనువు నావ లేక దాబ్బహ్ ........................................ 26
దాబ్బహ్ పరిశోధన ........................................ 27
నావనే ఎందుకు ఎంచుకోవడం జరిగింది? ........................................ 29
ప్రవక్తల స్మారక చిహ్నాలు ........................................ 31
దాబ్బహ్ ప్రత్యక్షమవుట ........................................ 32
ఖురాన్ బైబిల్ బోధనలలో వ్యత్యాసం ........................................ 36
మనువు ఓడ - తుర్కియే ........................................ 37
విశ్వవ్యాప్త సందేశ కార్య (గ్లోబల్ దావాహ్ ఎంపైర్) భవిష్యవాణి ........................................ 39

ముహమ్మద్ అనుచర సమాజ కార్యాచరణ (మిషన్)........................................ 41
నూహ్ ప్రవక్త ప్రాముఖ్యత ............................................................................ 41
ప్రళయ ప్రకటన ............................................................................................ 42
లెక్కల ఘడియ ............................................................................................ 44
వాక్య వివరణ ................................................................................................ 45

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# ప్రవక్తగా మనువు పాత్ర

నోవాహు లేక మనువు, ఆదాము తర్వాత వచ్చిన ప్రవక్త. ఆయన ఆదాము పదవతరంలో జన్మించారు. మహా ఋషి మనువు జీవితంలో ఒక విశిష్ట సంఘటన చోటుచేసుకుంది. అది భారీ వరద (great flood), నావ (Ark) లకు చెందిన సంఘటన. ఈ ప్రత్యేక సంఘటన దేవుని ప్రణాళిక రిత్యా బహిర్గతమైంది. ఈ సంఘటన చరిత్రకు పూర్వ కాలంలో (pre - historical period) లో జరిగింది. మనువు నావ చరిత్ర తర్వాత కాలంలో ఆవిష్కృతం అవ్వడం తర్వాతి తరాల వారికి గుణపాఠం గరిపే సూచనగా మారడం స్పష్టంగా ఆ సర్వేశ్వరుడికి ఆమోదయోగ్యమైనదిగా తెలుస్తుంది.

మహా ఋషి మనువు సంఘటన లిఖిత చరిత్ర (recorded history) లో నమోదు అవ్వలేదు. మనువు ప్రవక్త చరిత్రను తెలుసుకోవడానికి కేవలం రెండు మార్గాలే ఉన్నాయి. అదే ఖురాన్, బైబిల్. ఈ రెండింటిలో దీనికి సంబంధించిన వాక్యాలు ఈ క్రింది నకలు చేయడం జరిగింది.

# ఖురాను బోధన

ఖురాన్లోని 71వ అధ్యాయం పేరు ''నూహ్''. దాని తర్జుమా ఇలా ఉంది.

మేము ప్రవక్త నూహ్ (మనువు) ను అతని జాతి వద్దకు పంపాము, అతని జాతి ప్రజలపైకి బాధాకరమైన శిక్ష రాకమునుపే వారిని హెచ్చరించమని (ఉపదేశిస్తూ). అతను ఇలా అన్నాడు, ''నా జాతి ప్రజలారా! నేను మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరించటానికి వచ్చిన (సందేశహరుణ్ణి) వాణ్ణి. కనుక (మిమ్మల్ని హెచ్చ రిస్తున్నాను) సర్వేశ్వరుడి దాస్యం చెయ్యండి, ఆయనకు భయపడండి. నాకు విధేయత చూపండి, సర్వేశ్వరుడు మీ పాపాలను క్షమిస్తాడు, మిమ్మల్ని ఒక నిర్ణీత కాలం వరకు బ్రతుకనిస్తాడు. వాస్తవం ఏమిటంటే, సర్వేశ్వరుడు నిర్ణయించిన కాలం వచ్చినప్పుడు, దానిని తప్పించటం సాధ్యం కాదు. అయ్యో! ఈ విషయం మీకు తెలిస్తే ఎంత బాగుండును.''

అతను ఇలా విన్నవించుకున్నాడు, ''ప్రభూ! నేను నా జాతి ప్రజలను రేయింబవళ్లూ పిలిచాను. కాని నా పిలుపు వారి పరుగునే పెంచింది. నేను వారిని నీ క్షమాభిక్ష వైపునకు పిలిచినప్పుడల్లా, వారు చెవులలో వ్రేళ్లు దూర్చు కునేవారు, తమ వస్త్రాలతో ముఖాలను కప్పుకునేవారు మొండి వైఖరి అవలం బించారు మరియు అహంభావం ప్రదర్శించారు. అయినా నేను వారిని ఎలుగెత్తి పిలిచి సందేశం అందజేశాను. ఇంకా నేను బహిరంగంగా కూడ వారిలో ప్రచారం చేశాను, రహస్యంగా కూడా వారికి నచ్చజెప్పాను. నేను ఇలా అన్నాను, మీరు మీ ప్రభువును, క్షమించమని వేడుకోండి, నిస్సందేహంగా ఆయన గొప్ప క్షమావంతుడు. ఆయన మీపై ఆకాశం నుండి పుష్కలంగా వర్షం కురిపిస్తాడు, మీకు సిరిసంపదలనూ, సంతానాన్నీ ప్రసాదిస్తాడు, మీ కొరకు తోటలను సృష్టిస్తాడు మరియు మీ కొరకు కాలువలను ప్రవహింప జేస్తాడు. మీకేమయింది, అల్లాహ్కె మీరు ఎలాంటి గౌరవాన్నీ ఎందుకు ఆశించరు? వాస్తవానికి ఆయన మిమ్మల్ని విభిన్న రీతులలో సృజించాడు. సర్వేశ్వరుడు ఏవిధంగా ఏడు ఆకాశాలను ఒక దానిపై నొకటి సృష్టించాడో, వాటిలో చంద్రుణ్ణి కాంతిగానూ, సూర్యుణ్ణి దీపంగానూ చేశాడో, మీరు చూడటం లేదా? సర్వేశ్వరుడు మిమ్మల్ని భూమినుండి చిత్రవిచిత్రంగా మొలిపిం చాడు, తరువాత ఆయన మిమ్మల్ని ఈ భూమిలోకే తిరిగి తీసుకుపోతాడు, మళ్లీ దానినుండే యెకాయెకీ మిమ్మల్ని బయటకు తీసి నిలబెడతాడు. సర్వేశ్వరుడు మీ కొరకు భూమిని పాన్పు మాదిరిగా పరిచాడు మీరు దానిపై ఉన్న విశాలమైన మార్గాల నడవటానికి వీలు కల్పించాడు.

ప్రవక్త నూహ్ ఇలా అన్నాడు, “ప్రభూ! వారు నా మాటను కొట్టి పారేశారు, సంపదనూ, సంతానాన్నీ పొంది మరింత నష్టానికే గురి అయిన వారిని (సంపన్నులను) అనుసరించారు. వారు పెద్ద పెద్ద కుట్రలను పన్నారు. వారు, “మీరు మీ ఆరాధ్య దైవాలను ఎంతమాత్రం విడిచిపెట్టకండి. వద్దా, సువాలను విడిచిపెట్టకండి. యగూస్‌ను, యఊఖ్‌ను, నసర్‌ను కూడ విడనాడ కండి” అని అన్నారు. వీరు చాలామందిని మార్గచ్యుతులుగా చేశారు. నీవు కూడ ఈ దుర్మార్గులకు మార్గచ్యుతిలో తప్ప మరెందులోనూ వృద్ధిని ఈయకు.

వారు తమ పాపాల మూలంగానే ముంచబడ్డారు, నరకాగ్నిలోకి తోసివేయబడ్డారు. ఆ తరువాత వారు సర్వేశ్వరుడి నుండి తమను రక్షించే సహాయకుడెవణ్ణీ పొందలేకపోయారు. ప్రవక్త నూహ్ ఇలా అన్నాడు, “ప్రభూ! భూమిపై ఈ అవిశ్వాసులలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టకు. ఒకవేళ నీవు వారిని వదలిపెడితే, వారు నీ దాసులను అపమార్గం పట్టిస్తారు. వారి సంతతిలో ఎవడు పుట్టినా పరమ పాపిగా, కరుడుగట్టిన అవిశ్వాసిగా మాత్రమే రూపొందు తాడు. ప్రభూ! నన్నూ నా తల్లిదండ్రులనూ, విశ్వాసిగా నా ఇంట్లోకి ప్రవేశించిన ప్రతి వ్యక్తినీ, విశ్వాసులైన పురుషులూ, స్త్రీలూ అందర్నీ క్షమించు. దుర్మార్గులకు వినాశాన్ని తప్ప మరి దేనినీ అధికం చెయ్యకు.” -71: 1-28

ఖురాన్లోని సూరె హూద్లో మనువు ప్రవక్త, ఆయన మిషన్ గురించి కాస్త వివరంగా తెలపడం జరిగింది. ఖురాన్లోని ఆ వాక్యాల అనువాదం ఇలా ఉంది.

నూహ్కు వహీద్వారా ఇలా తెలుపబడిరది : నీ జాతిలో విశ్వసించే వారెవరూ లేరు. వారి అకృత్యాలకు బాధపడటం మానుకో. మా పర్యవేక్షణలో మా వహీకి అనుగుణంగా ఒక పడవను తయారుచెయ్యి. చూడు! దుర్మార్గం చేసిన వారిని గురించి నాకు సిఫారసు చెయ్యకు. వారందరూ ఇప్పుడు మునిగిపోయేవారే.

నూహ్ పడవను తయారుచేస్తున్నాడు. అతని జాతి సర్దారులలో అతనివైపుగా పోయే ప్రతివాడూ అతనిని ఎగతాళి చేసేవాడు. అతను ఇలా అన్నాడు : “మీరు గనక మమ్మల్ని చూసి నవ్వుతూ ఉంటే మేము కూడా మిమ్మల్ని చూసి నవ్వుతున్నాము. అతి త్వరలో స్వయంగా మీకే తెలుస్తుంది. అవమానం పాలుచేసే శిక్ష ఎవరిపై పడుతుందో, తొలగించినా తొలగని ఆపద ఎవరిపై విరుచుకుపడుతుందో.”

చివరకు మా ఆజ్ఞ వచ్చేసినప్పుడు, పొయ్యి పొంగింది. అప్పుడు మేము ఇలా అన్నాము : “ప్రతి జాతి నుండి ఒక్కొక్క జంటను పడవలో ఎక్కించు. నీ ఇంటివారిని కూడా - ఇదివరకే సూచింపబడిన వ్యక్తులు తప్ప. ఇందులో ఎక్కించు. ఇంకా విశ్వాసులను కూడా ఎక్కించుకో. నూహ్తో పాటు విశ్వసించిన వారు చాలా కొద్దిమంది మాత్రమే. నూహ్ ఇలా అన్నాడు: “ఇందులో ఎక్కండి. సర్వేశ్వరుడి పేరుతోనే దాని పయనం కూడా, దాని ఆగటం కూడా. నా ప్రభువు క్షమించేవాడూ, కనికరించే వాడూనూ.”

పడవ వారిని తీసుకుని తరలిపోతోంది. ఒక్కొక్క కెరటం పర్వతం మాదిరిగా లేస్తూ ఉంది. నూహ్ కుమారుడు చాలా దూరాన ఉన్నాడు. నూహ్ ఎలుగెత్తి పిలిచాడు: “బాబూ! మాతోపాటు ఎక్కెయ్యి. అవిశ్వాసులతో ఉండకు.” అతడు తిరిగి సమాధానం పలికాడు: “నేను ఇప్పుడే ఒక కొండపైకి ఎక్కుతాను. అది నన్ను నీళ్ళనుండి కాపాడుతుంది.” నూహ్ ఇలా అన్నాడు : “సర్వేశ్వరుడి తీర్పునుండి ఈనాడు రక్షించే వస్తువు ఏదీ లేదు, సర్వేశ్వరుడే  ఎవరిన్కైనా కరుణిస్తే తప్ప.” ఇంతలోనే ఒక కెరటం వారిద్దరికీ మధ్య అడ్డుగా వచ్చింది. అతడు కూడా మునిగిపోయే వారిలో కలసిపోయాడు.

ఆజ్ఞ జారీ అయింది : “భూమీ! నీ నీళ్ళన్నీ మింగివెయ్యి. ఆకాశమా! కురవటం మానివెయ్యి.” అప్పుడు నీరు భూమిలో ఇంకిపోయింది. తీర్పు జరిగిపోయింది. పడవ జూదీపై ఆగిపోయింది. “దుర్మార్గుల జాతి తొలగిపోయింది” అని చెప్పబడిరది.

నూహ్ తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు. “ప్రభూ! నా కుమారుడు నా కుటుంబం లోని వాడు.  నీ  వాగ్దానం నిజమైనటువంటిది, నీవు పాలకులలోకెల్లా గొప్పవాడవు, ఉత్తముడవు.” సమాధానంగా ఇలా అనబడిరది :  “నూహ్! అతడు నీ కుటుంబంలోనివాడు కాదు. అతడు ఒక చెడిపోయిన పని. కనుక ఏ విషయం యొక్క యథార్థం నీకు తెలియదో ఆ విషయం గురించి నన్ను వేడుకోకు. నిన్ను నీవు అజ్ఞానుల మాదిరిగా చేసుకోకు అని నేను నీకు ఉపదేశిస్తున్నాను.” నూహ్ వెంటనే ఇలా విన్నవించుకున్నాడు: “నా ప్రభూ! నాకు తెలియనిదానిని గురించి నిన్ను అడగటం నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. నీవు గనక నన్ను క్షమించకపోతే, నన్ను కరుణించకపోతే నేను సర్వనాశనం అయిపోతాను.”

ఇలా ఆజ్ఞ ఇవ్వబడింది : "నూహ్! దిగిపో. నీపై నీతో పాటు ఉన్న వర్గాలపై మా తరపు నుండి శాంతీ శుభాలూ కలుగుగాక. కొన్ని వర్గాలకు మేము కొంతకాలం వరకు జీవన సామగ్రిని ప్రసాదిస్తాము. తరువాత మా తరపు నుండి వ్యధాభరితమైన శిక్ష వారిపై పడుతుంది." -11: 36-48

# బైబిల్ బోధన

మనువు ప్రవక్త ప్రస్తావన బైబిల్ లోని ఆది కాండం (Genesis) లో వివరంగా వచ్చింది. దానికి సంబంధించిన భాగం ఇక్కడ నకలు చేయడం జరుగుతుంది:

మనువు వంశావళి యిదే. మనువు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను. మనువు దేవునితో కూడ నడచినవాడు. షేము, హాము, యాపెతను ముగ్గురు కుమారులను మనువు కనెను. భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయియుండెనుబీ భూలోకము బలాత్కారముతో నిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయి యుండెను. భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి. దేవుడు మనువుతోసమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చియున్నది. ఇదిగో వారిని భూమితోకూడ నాశనము చేయుదున చితిసారకపు మ్రానుతో నీకొరకు ఓడను చేసికొనుము. అరలు పెట్టి ఆ ఓడను చేసి లోపటను వెలుపటను దానికి కీలు పూయ వలెను. నీవు దాని చేయవలసిన విధమిది. ఆ ఓడ మూడువందల మూరల పొడుగును ఏబది మూరల వెడల్పును ముప్పది మూరల యెత్తును గలదై యుండ వలెను. ఆ ఓడకు కిటికీ చేసి పైనుండి మూరెడు క్రిందికి దాని ముగించవలెను. ఓడ తలుపు దాని ప్రక్కను ఉంచవలెను. క్రింది అంతస్థు రెండవ అంతస్థు మూడవ అంతస్థు గలదిగా దాని చేయవలెను. ఇదిగో నేనే జీవ వాయువుగల సమస్త శరీరులను ఆకాశము క్రింద నుండ కుండ నాశము చేయుటకు భూమిమీదికి జలప్రవాహము రప్పించుచున్నాను. లోకమందున్న సమస్తమును చని పోవును. అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును. నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను. మరియు నీతోకూడ వాటిని బ్రదికించి యుంచుకొనుటకు సమస్త జీవులలో, అనగా సమస్త శరీరులయొక్క ప్రతి జాతిలో నివి రెండేసి చొప్పున నీవు ఓడలోనికి తేవలెను. వాటిలో మగదియు ఆడుదియు నుండవలెను. నీవు వాటిని బ్రది కించి యుంచుకొనుటకై వాటి వాటి జాతుల ప్రకారము పక్షులలోను, వాటి వాటి జాతుల

ప్రకారము జంతువుల లోను, వాటి వాటి జాతుల ప్రకారము నేలను ప్రాకు వాటన్నిటిలోను, ప్రతి జాతిలో రెండేసి చొప్పున నీ యొద్దకు అవి వచ్చును.

మరియు తినుటకు నానావిధములైన ఆహారపదార్థములను కూర్చుకొని నీదగ్గర ఉంచుకొనుము. అవి నీకును వాటికిని ఆహారమగునని చెప్పెను. మనువు అట్లు చేసెను. దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను. -ఆదికాండము 6: 9-22

యెహోవా ఈ తరమువారిలో నీవే నా యెదుట నీతి మంతుడవై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటి వారును ఓడలో ప్రవేశించుడి. పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును పెంటులు ఏడును, పవిత్రములు కాని జంతువులలో ప్రతి జాతి పోతును పెంటియు రెండును ఆకాశ పక్షులలో ప్రతి జాతి మగవి యేడును ఆడువి యేడును, నీవు భూమి అంతటిమీద సంతతిని జీవముతో కాపాడునట్లు నీయొద్ద ఉంచుకొనుము. ఎందుకనగా ఇంకను ఏడు దినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును భూమిమీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాసులను భూమిమీద ఉండకుండ తుడిచివేయుదునని మనువుతో చెప్పెను. తనకు యెహోవా ఆజ్ఞాపించిన ప్రకారము మనువు యావత్తు చేసెను. ఆ జలప్రవాహము భూమిమీదికి వచ్చినప్పుడు మనువు ఆరువందల యేండ్లవాడు. అప్పుడు మనువును అతనితోకూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును ఆ ప్రవాహజలములను తప్పించుకొనుటకై ఆ ఓడలో ప్రవేశించిరి. దేవుడు మనువునకు ఆజ్ఞాపించిన ప్రకారము పవిత్ర జంతువులలోను అపవిత్ర జంతువులలోను, పక్షులలోను నేలను ప్రాకు వాటన్నిటిలోను, మగది ఆడుది జతజతలుగా ఓడలోనున్న మనువు నొద్దకు చేరెను. ఏడు దినములైన తరువాత ఆ ప్రవాహజలములు భూమిమీదికి వచ్చెను. మనువు వయసుయొక్క ఆరువందల సంవత్సరము రెండవ నెల పదియేడవ దినమున మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను. నలుబది పగళ్లును నలుబది రాత్రులును ప్రచండ వర్షము భూమిమీద కురిసెను. ఆ దినమందే మనువును మనువు కుమారులగు షేమును హామును యాపెతును మనువు భార్యయు వారితోకూడ అతని ముగ్గురు కోడండ్రును ఆ ఓడలో ప్రవేశించిరి. వీరే కాదు, ఆ యా జాతుల ప్రకారము ప్రతి మృగమును, ఆ యా జాతుల ప్రకారము ప్రతి పశువును, ఆ యా జాతుల ప్రకారము నేలమీద ప్రాకు ప్రతి పురుగును, ఆ యా జాతుల ప్రకారము ప్రతి పక్షియు, నానావిధములైన రెక్కలుగల ప్రతి పిట్టయు ప్రవేశించెను. జీవాత్మగల సమస్త

శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న మనువు నొద్ద ప్రవేశించెను. ప్రవేశించినవన్నియు దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము సమస్త శరీరులలో మగదియు ఆడుదియు ప్రవేశించెనుబీ అప్పుడు యెహెూవా ఓడలో అతని మూసివేసెను. ఆ జలప్రవాహము నలుబది దినములు భూమిమీద నుండగా, జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమిమీదనుండి పైకి లేచెను. జలములు భూమిమీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించినప్పుడు ఓడ నీళ్లమీద నడిచెను. ఆ ప్రచండ జలములు భూమిమీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతములన్నియు మునిగిపోయెను. పదిహేను మూరల యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములును మునిగిపోయెను. అప్పుడు పక్షులేమి పశువులేమి మృగములేమి భూమిమీద ప్రాకు పురుగులేమి భూమిమీద సంచరించు సమస్త శరీరులేమి సమస్త నరులేమి చచ్చిపోయిరి. పొడి నేలమీదనున్న వాటన్నిటిలోను నాసికారంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరిగలవన్నియు చని పోయెను. నరులతో కూడ పశువులును పురుగులును ఆకాశపక్షులును నేలమీదనున్న జీవరాసులన్నియు తుడిచివేయబడెను. అవి భూమిమీద నుండకుండ తుడిచివేయబడెను. మనువును అతనితో కూడ ఆ ఓడలో నున్నవియు మాత్రము మిగిలియుండెను. నూటఏబది దినముల వరకు నీళ్లు భూమిమీద ప్రచండముగా ప్రబలెను. -ఆదికాండము 7: 1-24

దేవుడు మనువును అతనితోకూడ ఓడలోనున్న సమస్త జంతువులను సమస్త పశువులను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు భూమిమీద వాయువు విసరునట్లు చేయుటవలన నీళ్లు తగ్గిపోయెను. అగాధ జలముల ఊటలును ఆకాశపు తూములును మూయబడెను. ఆకాశమునుండి కురియుచున్న ప్రచండ వర్షము నిలిచి పోయెను. అప్పుడు నీళ్లు భూమిమీదనుండి క్రమ క్రమముగా తీసి పోవుచుండెను. నూట ఏబది దినము లైనతరు వాత నీళ్లు తగ్గిపోగా ఏడవ నెల పదియేడవ దినమున ఓడ అరారాతు కొండలమీద నిలిచెను. నీళ్లు పదియవ నెలవరకు క్రమముగా తగ్గుచువచ్చెను. పదియవ నెల మొదటి దినమున కొండల శిఖరములు కనబడెను. నలుబది దినములైన తరువాత మనువు తాను చేసిన ఓడకిటికీ తీసి ఒక కాకిని వెలుపలికి పోవిడిచెను. అది బయటికి వెళ్లి భూమిమీదనుండి నీళ్లు ఇంకిపోవువరకు ఇటు అటు తిరుగుచుండెను. మరియు నీళ్లు నేలమీదనుండి తగ్గినవో లేదో చూచుటకు అతడు తన యొద్దనుండి నల్లపావుర మొకటి వెలుపలికి పోవిడిచెను. నీళ్లు భూమి అంతటి మీద నున్నందున తన అరకాలు నిలుపుటకు దానికి స్థలము దొరకలేదు గనుక ఓడలోనున్న అతనియొద్దకు తిరిగి వచ్చెను. అప్పుడతడు చెయ్యి

చాపి దాని పట్టుకొని ఓడలోనికి తీసికొనెను. అతడు మరి యేడుదినములు తాళి మరల ఆ నల్ల పావురమును ఓడలోనుండి వెలుపలికి విడిచెను.

సాయంకాలమున అది అతనియొద్దకు వచ్చినప్పుడు త్రుంచబడిన ఓలీవచెట్టు ఆకు దాని నోటనుండెను గనుక నీళ్లు భూమిమీదనుండి తగ్గిపోయెనని మనువునకు తెలిసెను. అతడింక మరి యేడు దినములు తాళి ఆ పావురమును వెలుపలికి విడిచెను. ఆ తరువాత అది అతని యొద్దకు తిరిగి రాలేదు. మరియు ఆరువందల ఒకటవ సంవత్సరము మొదటినెల తొలిదినమున నీళ్లు భూమిమీదనుండి యింకిపోయెను. మనువు ఓడ కప్పు తీసి చూచినప్పుడు నేల ఆరియుండెను. రెండవ నెల యిరువది యేడవ దినమున భూమియెండి యుండెను. అప్పుడు దేవుడు నీవును నీతోకూడ నీ భార్యయు నీ కుమారులును నీ కోడండ్రును ఓడలోనుండి బయటికి రండి. పక్షులు పశువులు భూమిమీద ప్రాకు ప్రతి జాతి పురుగులు మొదలైన సమస్తశరీరులలో నీతోకూడ నున్న ప్రతిజంతువును వెంటబెట్టుకొని వెలుపలికి రావలెను. అవి భూమిమీద బహుగా విస్తరించి భూమిమీద ఫలించి అభివృద్ధి పొందవలెనని మనువుతో చెప్పెను. కాబట్టి మనువును అతనితో కూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును బయటికి వచ్చిరి. ప్రతి జంతువును ప్రాకు ప్రతి పురుగును ప్రతి పిట్టయు భూమిమీద సంచరించునవన్నియు వాటి వాటి జాతుల చొప్పున ఆ ఓడలోనుండి బయటికి వచ్చెను. అప్పుడు మనువు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువు లన్నిటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలి అర్పించెను. అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించిఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను. ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును కోతకాలమును శీతోష్ణములును వేసవి శీత కాలములును రాత్రింబగళ్లును ఉండక మానవని తన హృద యములో అనుకొనెను. -ఆదికాండము 8: 1-22

# సమీక్ష

మనువు ప్రవక్తకు ఏ మిషన్ అయితే ఉండిందో, ఇతర ప్రవక్తలందరికి కూడా అదే మిషన్ ఉ ండింది. ఆదాము నుండి మొదలుకొని మొహమ్మద్ వరకు వచ్చిన ప్రవక్తలందరి ఏకైక మిషన్, మానవుడికి భగవంతుడి సృష్టి ప్రణాళిక (creation plan) గురించి తెలపడం. ఇహ లోకం ఒక పరీక్షా లోకం (testing ground) అని వారికి తెలియజేయాలి. ఇక్కడ మనిషికి స్వేచ్ఛనిచ్చి,

ఎవరు తమ స్వేచ్ఛను సక్రమంగా వినియోగించుకుంటారో, ఎవరు అక్రమంగా వినియోగించుకుంటాడో పరీక్షించడం జరుగుతుంది. ఈ వ్యవహారం అంతా ఒక నిర్ణీత సమయం (appointed time) వరకు జరుగుతుంది. దీని తర్వాత ప్రళయం సంభవిస్తుంది. ఖురాన్ వాక్యాల ప్రకారం (14:48) ప్రస్తుత లోకాన్ని మార్చి మరో ప్రపంచాన్ని నిర్మించడం జరుగుతుంది. పరీక్షలో ఉత్తీర్ణులైన వారు శాశ్వత స్వర్గంలో స్థానం పొందుతారు. విఫలమైన వారి నివాస స్థలం నరకం అవుతుంది.

మహా ఋషి మనువు తన జాతిని సుదీర్ఘ కాలం పాటు అన్ని విధాలా వివరించారు. కొందరు ఆయన మాటలను అంగీకరించారు. చాలామంది తిరస్కరించారు. ఆ తర్వాత ఇంతకుమించి మరెవడూ అంగీకరించే వాడు లేడని తేలిపోయే సమయం వచ్చేసింది. సమాజం ఎంతగా చెడిపోయిందంటే, అందులో కొత్తగా జన్మించే ప్రతి వ్యక్తి కేవలం పాపాత్ముడై ఎదుగుతాడు.

ఆ సమయంలో మహా ఋషి మనువు, సర్వేశ్వరుని  ఆజ్ఞానుసారం వేడుకున్నారు. ఆ తర్వాత మనువు తుఫాను అనే సంఘటన సంభవించింది. సర్వేశ్వరుడి ఆజ్ఞానుసారం మనువు  ఒక పెద్ద నావను తయారు చేశాడు. మహా ఋషి మనువు, ఆయన విశ్వసించిన వారు ఆ నావాలో ప్రయాణం చేశారు. మిగతా వారంతా తుఫానులో మునిగిపోయారు. పుణ్యాత్ములను కాపాడే వారిని శాశ్వత స్వర్గానికి అర్హులుగా నిర్ధారించడం జరిగింది. పాపాత్ములు నాశనం అయిపోయి శాశ్వత నరకానికి అర్హులయ్యారు.

మనువు తుఫాను కు చెందిన ఈ వ్యవహారం ఒక చారిత్రక ఉదాహరణ స్థాయిని కలిగి ఉంది. అంతిమ కాలంలో మానవ చరిత్ర ముగింపుకు చేరుకున్నప్పుడు ప్రవక్త నూహ్ సంఘటన మాదిరిగా, అంతకు మించిన తీవ్రతతో ఖురాన్ లో ప్రళయంగా పేర్కొనబడిన మరో పెద్ద తుఫాను వస్తుందనడానికి భగవంతుడు మనువు తూఫాను ను ఉదాహరణగా చేశాడు. ప్రళయానంతరం దేవుని ప్రణాళిక ప్రకారం మానవ జీవితం మరో దశ ప్రారంభం అవుతుంది. అదే పరలోక దశ. అది పరిపూర్ణంగాను, శాశ్వతంగా ఉంటుంది.

ఆదాము ఆది పురుషుడే కాక అది ప్రవక్త కూడా. సర్వేశ్వరుడు, ఆయనకు ఇచ్చిన షరియత్తు ఆయన తర్వాతి తరాలు కూడా అనుసరించాయి. కానీ మెలమెల్లగా వారిలో పతనం వచ్చేసింది. ఈ పతనావస్థ వ్యక్తి పూజ (personalty cult) రూపంలో జనించింది.

ప్రారంభంలో తమ పూర్వీకుల 71:23 ప్రకారం “వద్ద, సువా, యాగూస్, నసర్లు” చనిపోయిన తర్వాత వారిని గౌరవించడం మొదలుపెట్టారు. దాని తర్వాత వారిలో తమ పెద్దల పట్ల పవిత్రతా విశ్వాసం చోటుచేసుకుంది. క్రమక్రమంగా వారు తమ ఈ పెద్దల విగ్రహాలను తయారు చేశారు. ఆ తర్వాత వాటిని పూజించడం ప్రారంభించారు.

ఈ చెడు వారిలో హద్దు మీరిన తర్వాత అల్లాహ్, వారి జాతి నుండే మహా ఋషి మనువును పుట్టించాడు. బైబిల్ బోధనల ప్రకారం ప్రవక్త మనువు ఆదాము పదవతరంలో జన్మించారు. మహా ఋషి మనువుకు, సర్వేశ్వరుడు అసాధారణ రీతిలో 950 ఏళ్ల సుదీర్ఘ వయస్సును ఇచ్చాడు. ఖురాన్లోని నూహ్ సూరాలో మనువు సందేశ కార్యము గురించి వివరించడం జరిగింది. ఇతర ప్రవక్తల మాదిరి మనువు సందేశం కూడా ప్రధానంగా రెండు విషయాల వైపు ఉండింది. ఏకేశ్వరుపాసన, ప్రళయమే ఆ రెండు విషయాలు.

కానీ ఆ జాతి ఎంతలా చెడిపోయిందంటే, కొందరు మినహాయించి మిగతా వారంతా మనువు సందేశాన్ని స్వీకరించడానికి సిద్ధపడలేదు. ఖురాన్లో వారి వాదన ఈ క్రింది విధంగా నకలు చేయబడింది.

**“వద్ద సువాలను విడిచిపెట్టకండి. యాగూస్ను,యాఊఖ్ను, నసర్ను కూడ విడనాడకండి.”**
**-71:23**

ఇలాంటి పరిస్థితులు తప్పుడు పోలికల (wrong comparison) వల్ల జనిస్తాయి. నూహ్ జాతి ముందు ఒక వైపు సామాన్య మానవుడిలా కనిపించే ఒక ప్రవక్త ఉన్నాడు. మరోవైపు వారి పూర్వపు పెద్దలు ఉన్నారు. వారి చుట్టూ కథకుల (story tellers) కాల్పని కథల అందమైన వలయం నిర్మించారు. ఈ స్వయం కల్పిత పోలికలలో 11:27 ప్రకారం వారికి మనువు ప్రవక్త ఒక సాధారణ వ్యక్తిగా కనిపించారు. దీనికి ప్రతిగా పూర్వపు వ్యక్తులు వారికి చాలా గొప్పవారిగా కనిపించారు. ఈ తప్పుడు పోలికలు వారిలో అపనమ్మకం (%ట్ఖుశ్రీంవ ఎశీఅజఱఅష్ఱశీఅ%) పుట్టించాయి. దాని ఆధారంగా వారు తమ సమకాలిన ప్రవక్తను తిరస్కరించారు.

ఆ జాతిలో ఇంకా మరో వ్యక్తి విశ్వసించడం జరగదు అని నిర్ధారణ అయ్యాక, ఆ ప్రాంతంలో ఒక పెద్ద తుఫాను తేవాలని, పుణ్యాత్ములను కాపాడుకోవాలని, పాపాత్ములు అందరినీ నాశనం చేయాలని సర్వేశ్వరుడు నిర్ణయం తీసుకున్నాడు. పురావస్తు శాస్త్ర పరిశోధనల ప్రకారం మనువు జాతి గృహాలు మెసపటోమియా (Mesopotamia) గా పిలువబడే టిగ్రీస్, యూఫ్రేట్స్ నదాల మధ్యలో ఉన్న ప్రాంతంలో ఉండేవి.

## మనువు నావా వ్యవహారం

ప్రవక్తను నిరాకరించడం సాదాసీదా వ్యవహారం కాదు. ప్రవక్తలను నిరాకరించేవారు ఈ లోకంలో భగవంతుని సృష్టి ప్రణాళిక ప్రకారం జీవించడానికి సిద్ధంగా లేమని నిరూపిస్తున్నట్లు. ఇలాంటివారు భగవంతుని ఈ ప్రపంచంలో మరింత కాలం నివసించే అవకాశాన్ని కోల్పోతున్నారు. వారిని ప్రకారం వివిధ రకాల శిక్షల ద్వారా నాశనం చేయడం జరుగుతుంది. - 29:45

మహా ఋషి మనువు శ్రోతలతో, ఈ వ్యవహారంలో భిన్నమైన పద్ధతిని అవలంబించడం జరిగింది. ఆ భిన్నమైన పద్ధతి ఏమిటంటే, ఒక పెద్ద తుఫాను ద్వారా పాపాత్ములను నాశనం చేసి, పుణ్యాత్ములను ఒక నావ ద్వార రక్షించడం. ఈ ప్రత్యేక విధానం (policy) గురించి ఖురాన్లో రెండు వాక్యాలలో ఈ విధంగా తెలపడం జరిగింది.

“తరువాత నూహ్ (మనువు)ను, నావలోని వారినీ మేము రక్షించాము. దానిని మేము ప్రపంచ వాసులకు ఒక గుణపాఠం వంటి సూచనగా చేశాను.” -29:15

“నిశ్చయంగా మేము ఈ సంఘటనను ఒక సూచనగా మిగిల్చి ఉంచాము. మరి హితబోధను గ్రహించే వాడెవడైనా ఉన్నాడా.” -54:15

దీని అర్థం ఏమిటంటే, మహా ఋషి మనువు వ్యవహారంలో నావ విధానం ఎందుకు అవలంబించడం జరిగిందంటే, అది సురక్షితంగా ఉండి, తర్వాత తరాలకు సూచనగా వారు భగవంతుని ప్రణాళికను తెలుసుకోవడానికి మార్గం అవ్వాలని.

# నావ - తుఫానుల విధానం

ప్రవక్త మనువు జాతి మెసపటోమియా ప్రాంతంలో నివసించేది. సర్వేశ్వరుని ఆజ్ఞనుసారం అక్కడ పెద్ద వరద వచ్చింది. తెలిసిన చరిత్ర ప్రకారం, ఇది దాని స్వభావ రీత్యా ఏకైక వరద. వరద నీటిమట్టం పెరిగినప్పుడు మహా ఋషి మనువు  నావ ఈదుతూ విభిన్న దిశలలో వెళ్ళగలిగేది. కానీ ఆ నావ భగవదాజ్ఞ మేరకు అది తుర్కియే వైపు మళ్ళింది. మెసపటోమియాకు చేరువలో ఉన్న అరారత్ లేదా జూది పర్వతశ్రేణులలో హిమానాదాలు ఏర్పడటమే దీనికి కారణమని స్పష్టంగా తెలుస్తుంది. దాదాపు 1600 కిలోమీటర్లు ప్రయాణం చేసి తుర్కియేకు పశ్చిమాన ఉన్న జూదీ పర్వతం మీదికి చేరుకుని, అక్కడే ఆగిపోయింది.

వరద నీటిమట్టం తగ్గిన తర్వాత నావా లోని వాళ్ళు నావ నుండి బయటకు వచ్చారు. వారిలో నూహు సంతానంలోని హామ్ (ham), సామ్ (shem), యాఫత్ (Japheth) అనే ముగ్గురు వ్యక్తులు ప్రత్యేకించి ఉన్నారు. మానవ తరాలు మనువుకు పుట్టిన ఈ ముగ్గురు కుమారుల ద్వారానే నడిచాయి. ఆయన కుమారులలోని ఒకరైన యాఫతు యూరోప్ ప్రాంతంలో స్థిరపడ్డారని, మరో కుమారుడైన హాము అఫ్రికాలో, మూడవ కుమారుడైన సాము ఆసియాలో నివసించారని చెప్పడం జరుగుతుంది. మనువు కాలం వరకు ఉన్న మానవ తరాలు ప్రత్యక్షంగా ఆదాము సంతానము. నోవోహు తర్వాత ప్రపంచంలోని జనాంగం అత్యధికంగా అతని ముగ్గురు కుమారుల ద్వారానే వ్యాపించింది.

# మనువు గాథ

మనువు తో పాటు నావాలో రక్షించబడిన వ్యక్తులు ప్రపంచ నలుమూలలా వివిధ ప్రాంతాలలో స్థిరపడినారు. మెలమెల్లగా వారి తరాలు వృద్ధి చెంది నేల నాలుగు చెరుగులా విస్తరించాయి. ఈ జనాలు తమతో పాటు గొప్ప వరద (great flood) గాథను తమ వెంట తీసుకుని వచ్చారు. ప్రతి జాతిలో పెద్ద తుఫాను గాథ ఏదో ఒక రూపంలో లభించడానికి గల కారణం ఇదే. సుదీర్ఘకాలం వరకు మహా ఋషి మనువును ఆయన గాథను కేవలం ఒక కట్టు కథ (myth) గా భావించడం జరిగేది. అయితే, అవి బైబిల్, ఖురాన్ లో పేర్కొనబడినందున మనువు గాథను చారిత్రక రుజువు

ఏమిటనే ప్రశ్న ప్రజలలో ముఖ్యంగా యావత్ యూద, క్రైస్తవ పండితుల మనసులలో ఉండిపోయింది. దీని గురించి అన్వేషణ, పరిశోధన నిరంతరాయంగా కొనసాగింది. బైబిల్లో ప్రవక్త మనువు గాథ వివరంగా రావడం వల్ల యూద, క్రైస్తవ పండితులకు ఆసక్తికర అంశం అయిపోయింది. పెద్ద ఎత్తున ఈ అంశం గురించి పరిశోధన కొనసాగింది. ప్రత్యేకించి బైబిల్ లో ప్రవక్త మనువు అతని జాతి వారు నివసించిన చోటుగా చెప్పబడిన ప్రాంతం గురించి పరిశోధనలు జరిగాయి.

## బైబిల్, ఖురానుల వ్యత్యాసం.

ప్రవక్త మనువు గాథ, అతని నావ గాథ బైబిల్లో ఉంది, ఖురానులోనూ ఉంది. కానీ రెండింటిలోనూ ఒక వ్యత్యాసం ఉంది. బైబిల్లో ఈ గాథ కేవలం గతంలో జరిగిన ఒక సంఘటనగా మాత్రమే వచ్చింది. ఖురాన్లో ఈ గాథ తెలపడమే గాక మరో విషయం కూడా వచ్చింది. అదేమిటంటే, మనువు నావా సర్వేశ్వరుని ప్రత్యేక ఏర్పాటు రిత్యా సంరక్షించబడి, తర్వాతి కాలంలో ప్రత్యక్షమై జనాలకు గుణపాఠమవ్వడం. ఈ క్రమంలో కురాన్ లోని వాక్యాలు ఈ క్రింది విధంగా నమోదు చేయడం జరిగింది.

“తరువాత నూహ్నూ, నావలోని వారి నీ మేము రక్షించాము. దానిని మేము ప్రపంచ వాసులకు ఒక గుణపాఠం వంటి సూచనగా చేశాను.” -29:15

“నిశ్చయంగా మేము ఈ సంఘటనను ఒక సూచనగా మిగిల్చి ఉంచాము. మరి హితబోధను గ్రహించే వాడెవడైనా ఉన్నాడా.” -54:15

“గాలివాన ఉధృతమైనప్పుడు, మేము మిమ్మల్ని నావలోకి ఎక్కించాము. ఈ విధంగా మేము ఈ సంఘటనను మీకు గుణపాఠం నేర్పే జ్ఞాపికగా ఉండేలా చేశాము. జ్ఞాపకం ఉంచుకునే చెవులు దానిని చిరకాలం జ్ఞాపకం ఉంచుకునేలా కూడ చేశాము.” -69:11-12

ఖురాన్ లోని ఈ వాక్యాలు క్రీ.శ.7వ శతాబ్దపు తొలి పావు భాగంలో అవతరించాయి. ఆ సమయం లో పూర్తి ప్రపంచంలో మనువు నావ ఏ ప్రాంతంలో సురక్షితంగా ఉండిందో అనే విషయం ఎవరికీ తెలియదు. అరబ్ నుంచి అజమ్ (అరబ్బేతర ప్రాంతం) వరకు ఈ సంఘటన ఏ ఒక్కరికి ఏమాత్రం తెలియని సంఘటన.

ఇలాంటి పరిస్థితులలో మనువు నావ సురక్షితంగా ఉందని, అది భవిష్యత్తులో ఒక సూచనగా బహిర్గతం అవుతుందని ఖురాన్లో ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటన ఒక సాధారణ భవిష్యవాణి స్థాయిని కలిగి ఉంది. వేల ఎండ్ల కంటే అధిక కాలం వరకు మనువు నావ గురించి నిరంతరాయంగా అజ్ఞానస్థితి కొనసాగింది. 20వ శతాబ్దం చివరలో మొదటిసారి వైమానిక ఫోటోగ్రఫీ (Ariel photography) ద్వారా తుర్కియే పశ్చిమ సరిహద్దులలో ఉన్న పర్వతం మీద నావ వంటి వస్తువేదో ఉందని తెలుసుకోవడం జరిగింది.

మనువు నావ బహిర్గత మవ్వడం భగవంతుని గొప్ప ప్రణాళికలో ఒక భాగం. మానవ చరిత్ర ముగింపుకు ఇదొక ప్రారంభిక ప్రకటన. మనువు నావ చివరాకరుసారి మరో పెద్ద తుఫాను రాబోతుందని సూచనాత్మకంగా తెలియజేస్తున్నది. ఈ తుఫాను తర్వాత మానవ జీవితపు ఒక దశ ముగియనున్నది. మరో దశ ప్రారంభమవునున్నది. మొదటి దశ తాత్కాలికమైనది. రెండవ దశ శాశ్వతమైనది. జీవితపు మొదటి దశ స్థానం ఇహలోకమైతే రెండవ జీవిన దశ స్థానం పరలోకం.

మనువు నావ సురక్షితంగా ఉందని ఖురాన్లో తెలపడం జరిగింది. దీని వెనక ఏ ఉద్దేశమూ లేకుండా ఆ నావ అలా ఉండదు. కాబట్టి, ఆ నావ తర్వాత కాలంలో ప్రళయం కంటే ముందు ఒక చారిత్రక సూచనగా బహిర్గతమవ్వడం కోసం సురక్షితం చేయడం జరిగింది అని చెప్పడమే సరైనది. మనువు నావకు రెండవసారి ఏమవ నుందనేది ఇప్పుడున్న అసలు ప్రశ్న. యోచన చేయడం ద్వారా దాదాపుగా మనువు నావ గురించిన ఈ రెండవ ప్రత్యక్షత సంఘటన ఖురాన్ (27:82), హదీసు (సహీ ముస్లిం: 2941) లో దాబ్బహ్ (ప్రాకు లాడేది) అనే పదంతో వివరించడం జరిగిందని తెలుస్తుంది.

దాబ్బహ్ అనేది మనువు నావకు చెందిన అలంకారిక పేరు. దాబ్బహ్ కు "ప్రాకులాడేది" అని శాబ్దిక అర్థం. ప్రాకులాడే వేగంతో నడిచే ఏ వస్తువైనా దాబ్బహ్ అనబడుతుంది. మనువు నావ నీటిపై ప్రాకుతూ నడిచింది. కాబట్టి దీనిని అలంకారీకంగా దాబ్బహ్ అనడం జరిగిందని ఊహించడమే సరైనది.

# మనువు నావ

ఏ దేశానికి లేని ప్రత్యేకత తుర్కియే దేశానికి ఉంది. అదేమిటంటే, ప్రారంభ కాలపు ప్రవక్త అయిన మనువుకు చెందిన నావకు చివరి గమ్యస్థానంగా మారిన దేశం తుర్కియే. ఇదివరకు తెలుపబడినట్టు 5000 సంవత్సరాల పూర్వం ప్రవక్త మనువు కాలంలో ఒక పెద్ద తుఫాను సంబంధించింది. ఆ సమయంలో ప్రవక్త నూహ్ తన సహచరులను వెంటబెట్టుకుని ఒక నావలో ప్రయాణం చేశారు. ఈ నావా ప్రాచీన ఇరాక్ నుంచి ప్రయాణించి టర్కీ పశ్చిమ సరిహద్దుల్లో ఉన్న అరారత్ పర్వతం (Ararat Mountain) ఉపరితలంపై నిలబడింది.

ఈ సంఘటన ప్రస్తావన బైబిల్లోనూ, ఖురాన్లోనూ, ఇతర చరిత్ర గ్రంథాల్లోనూ ఒక గాధగా ఉండింది. అయితే ఆ నావ ఎక్కడుంది అనే విషయం ఏ ఒక్కరికి ఖచ్చితంగా తెలియదు. దాని కారణం ఏమిటంటే, తర్వాత కాలంలో నిరంతరాయంగా మంచు కురవడం చేత ఆ నావ మంచు యొక్క ఒక లావు పాటి పొర (glacier) కింద దాక్కుండిపోయింది. ప్రస్తుత కాలంలో గ్లోబల్ వార్మింగ్ పర్యావసనంగా ప్రతి చోటా మంచు పొరలు కరగటం జరిగింది. దానివల్ల అరారత్ పర్వతపు మంచు కూడా కరిగిపోయింది. దీని తర్వాత ఆ నావ ఒక పరిశోధనాంశం అయ్యింది.

20వ శతాబ్దం చివర్లో కొందరు వ్యక్తులు విమానంలో వ్యవహరిస్తూ పర్వతం మీద నావను చూశారని వార్తలు వస్తుండేవి. 2010లో ఒక వార్త వచ్చింది. అదేమిటంటే, కొందరు పర్వత నిపుణులు పర్వతాన్ని అధిరోహించి అరారత్ ఉపరితలానికి చేరుకున్నారు. నావను నేరుగా పరిశోధించారు. నావకు చెందిన ఒక ముక్క తీసుకొని దానిపై శాస్త్రీయ పరిశోధన జరిపారు.

ఈ శాస్త్రీయ పరిశోధన ద్వారా ఆ నావ వయసు నిర్దిష్టంగా 4800 సంవత్సరాలు అని తేలింది. మనువు తుఫాను కూడా సరిగ్గా అదే కాలంలోనే సంభవించింది.

A group of Chinese and Turkish Evangelical explorers said they believe they may have found Noha%µ%s ark -4000 metres up a mountain in Turkey. The team say they recovered wooden specimens from a structure on

Mount Ararat in eastern Turkey that carbon dating crude was 4800 years old, around the same time the Ark is said to have been afloat. (The Times of India, New Delhi, April 28, 2010)

ఖురాన్లో మనువు నావ గురించి అనేక చోట్ల ప్రస్తావించడం జరిగింది. వాటిలో ఒకటి సూరె అన్కబుత్లో ఈ క్రింది విధంగా ఉంది.

“తరువాత నూహ్ను, నావలోని వారి నీ మేము రక్షించాము. దానిని మేము ప్రపంచ వాసులకు ఒక గుణపాఠం వంటి సూచనగా చేశాను.” -29:15

Then we saved him and those who were with him in the Ark, and made it a sign for mankind.

మనువు నావ ప్రవక్తల ప్రాచీన జ్ఞాపిక. ఖురాన్ లో ప్రస్తావిత పాఠం ప్రకారం తర్వాతి కాలం వారికి ఇదంతా తెలియాలని, అది వారికి సత్య ధర్మానికి సంబంధించిన ఒక చారిత్రక సాక్ష్యం అవ్వాలని. ఈ ప్రాచీన జ్ఞాపికను సురక్షితంగా ఉంచడం జరిగింది.

కానీ, ఇది సాధారణ విషయం కాదు. ఈ సార్వత్రిక సంఘటనను బహిర్గత పరచడం కోసం చాలా షరతులు అవసరం అయ్యాయి. అందుకోసం ఆ నావా ఎలాంటి దేశంలో నిలబడాల్సి ఉండిందంటే, 11:44 ప్రకారం దాని స్థానాన్ని బట్టి అది ప్రపంచవ్యాప్తంగా తన పాత్రను పోషించే పొజిషన్లో ఉండటం తప్పనిసరి అయింది. మనువు నావ ప్రత్యక్షత ఒక నిర్ణీత సమయంలో జరిగింది. ఆ సమయం ఎలాంటిదంటే, అందులో ప్రపంచ కమ్యూనికేషన్, గ్లోబల్ టూరిజం, ప్రింటింగ్ ప్రెస్ ల యుగం వచ్చిండాలి. ఎందుకంటే దైవ గ్రంథమైన ఖురాను ముద్రిత కాపీలు జనాలకు ఇవ్వడం కోసం తయారు చేయబడాలి. ప్రపంచం ఓపెన్ నెస్ దశకి చేరుకుని ఉండాలి. దానితో పాటు కొన్ని విషయాలు కూడా అంతరించిపోయి ఉండాలి. అవేమిటంటే, మతపరమైన అణిచివేత, కఠినత్వం (rigidity), వేర్పాటువాదం (separatism), సంకుచిత మనస్తత్వం (narrow - mindness) వగైరా...

తుర్కియేలోని అరారత్ పర్వతం మీద మనువు నవ ఉండటం అనూహ్యామైన ప్రత్యేక

సంఘటన. మంచు పొరలు కరిగే సమయం వచ్చినప్పుడు, మొత్తం నావ బహిర్గతమైనప్పుడు, అక్కడ చేరుకునే మార్గం సాఫీగా ఉన్నప్పుడు, తుర్కి ఏ పర్యాటక పటంలో నిస్సందేహంగా మొదటి స్థానంలో నిలుస్తుంది. ప్రపంచ జనాలందరూ ఈ వింతను చూడటం కోసం తుర్కియేకి ఎగబడతారు.

ఆ విధంగా టర్కీ వాసులకు తమ దేశంలో ఉంటేనే పూర్తి ప్రపంచం వరకు దైవ సందేశాన్ని చేరవేసే అవకాశం లభిస్తుంది. టర్కీకు వచ్చే పర్యాటకులకు మనువు నావ ఉనికి గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన ఖురాన్ గ్రంథం అన్నిటికంటే పెద్ద గిఫ్ట్ ఐటమ్ (gift item) అయినప్పుడు ఇదంతా జరుగుతుంది.

## ప్రవక్త మనువుకు చెందిన చారిత్రక నావ

మనువు నావ చెక్కతో తయారు చేయడం జరిగింది. అది బహిరంగ ప్రదేశంలో ఉండింటే అది త్వరలోనే కుళ్ళిపోయి అంతరించిపోయేది. కానీ జూది ప్రాంతం తీవ్రమైన చల్లటి ప్రాంతం. నావా అక్కడ ఆగిన తర్వాత నిరంతరాయంగా మంచు కురుస్తూ (snow fall) ఉండేది.

దీని పరిణామంగా నావ పైన లావుపాటి మంచు పొర పేరుకుపోయింది. ఈ విధంగా నావ మందపాటి మంచు పుర కింద ఖననం చేయబడి తరుగుదల ప్రక్రియ నుండి రక్షించబడింది.

భౌగోళిక శాస్త్ర పరిభాషలో ఫాసిలైజేషన్ (fossilization) గా పిలవబడే ఒక నియమం ఉంది. ఇది ఫాసిల్ అనే పదం నుండి ఉద్భవించింది. ఒక వస్తువు చాలా కాలం పాటు భూమి కింద పాత పెట్టబడినప్పుడు, అది నిర్దిష్ట రసాయన ప్రక్రియ (chemical process) ద్వారా క్రమంగా తన స్వభావాన్ని మార్చుకుంటుంది. అది చెక్క లేదా ఎముకకు బదులుగా రాయిలా మారుతుంది. ఈ ఫాసిలైజేషన్ ప్రక్రియ ఇంచుమించు ఒక వెయ్యేండ్లలో పూర్తవుతుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఆ వస్తువు తన అసలు రూపాన్ని అలాగే ఉంచుకుంటూ రాయిలా మారిపోతుంది. ఈ విధంగా అది తన అస్తిత్వాన్ని శాశ్వతంగా నిలుపుకుంటుంది.

అల్లాహ్ తన ప్రణాళిక ప్రకారం మనువు నావను సురక్షితంగా ఉంచాల్సి ఉండింది. అప్పుడు వచ్చిన జల ప్రళయం ఒక పెద్ద ప్రాంతంలో విస్తరించింది. అంటే దాదాపు టైగ్రిస్, యూఫ్రేట్స్

(ఇరాక్) ప్రాంతం నుంచి తుర్కియే తూర్పు సరిహద్దు వరకు జల ప్రళయం మీద ఈ నావ తెలియాడుతూ ఉండింది. దేవుని నిర్ణయం ప్రకారం నావ ఆ తుఫానులో తేలుతూ జూది పర్వత శిఖరం మీదికి చేరుకుంది. అక్కడ సుదీర్ఘ కాలం పాటు ఫాసిల్ (fossil) ప్రక్రియలో ఉండి దాని పరిణామం అది శిలాజముగా మారిపోయింది.

## దేవుని ప్రణాళికకు చారిత్రక ఆధారాలు

మనువు నావ వేల సంవత్సరాల వరకు గ్లేషర్ కింద సురక్షితంగా ఉండింది. ప్రకృతి నియమాల ప్రకారం నావ పూర్తిగా శిలాజము (fossil) అయిపోయింది. దీని తర్వాత క్రీస్తు శకం 19వ శతాబ్ద చివరి కాలంతో పాటు గ్లోబల్ వార్మింగ్ (global warming) దశ వచ్చేసింది. దీని పరిణామంగా పర్వతాల మీద పేరుకున్న పెద్ద పెద్ద మంచు పొరలు క్రమక్రమంగా కరగ నారంభమయ్యాయి. చివరికి గడ్డ కట్టిన మంచు పెద్ద భాగం కరిగి నీటి రూపంలో సముద్రంలోకి ప్రవహించింది.

దాబ్బహ్ అంటే ఈ మనువు నావనే. ఈ క్రమంలో ఒక ఉల్లేఖనంలోని పదాలు చాలా అర్థవంతంగా ఉన్నాయి. అవి:

"దాబ్బహ్ ప్రత్యక్షమైనప్పుడు అన్నిటికంటే ముందు దాని శిరస్సు బహిర్గతం అవుతుంది." - తఫ్సీరె మజ్హారి 7/133

ఇది మనువు నావ విషయంలో జరిగిన సంఘటనకు ఉపమాన రీతిలో తెలుపబడిన సరైన వివరణ. గ్లోబల్ వార్మింగ్ పరిణామం లో మంచు కరుగుతున్నప్పుడు సహజ రీతిలో నావ పై భాగం తెరుచుకుంది. మెలమెల్లగా పూర్తి నావ బయటపడింది.

మనువు నావ గురించి యోచన చేసినట్లయితే దాని పూర్తి వ్యవహారం ఒక దైవిక ప్రణాళికా అని తెలుస్తుంది. మనువు జాతి వినాశనానికి ఒక పెద్ద జల ప్రళయ విధానాన్ని ఎన్నుకోవడం, మళ్లీ నోవా ఒక నిర్ణీత దిశ వైపు ప్రయాణించి జూదీ పర్వతం చేరుకోవడం, మళ్లీ అది ఒక మంచి పొర కింద అణిగిపోవడం, ఫాసిలైజేషన్ ప్రక్రియ ద్వారా అది శాశ్వతంగా సురక్షితం అవ్వడం, మళ్లీ గ్లోబల్ వార్మింగ్ ద్వారా అది బయల్పడటం, మళ్లీ 20వ శతాబ్దపు కాలం రావడం, ప్రింటింగ్ ప్రెస్, మోడరన్ కమ్యూనికేషన్, ప్రపంచ పర్యాటకంతో పాటు ఇతర కారణాల పరిణామంగా

మనువు నావను ప్రవక్తల చరిత్రకు చెందిన ఒక పాయింట్ ఆఫ్ రెఫెరెన్స్ రూపంలో తీసుకోవడం, ఆధునిక సాధనాలను వినియోగిస్తూ ప్రవక్తల సందేశాన్ని పూర్తి ప్రపంచానికి చేరవేయడం సుసాధ్యం అయింది. మనువు నావ గురించి ఖురాన్లో సూచనాత్మకంగా చెప్పబడిన వాస్తవం ఇదే.

“సర్వేశ్వరుడి పేరుతోనే దీని గమనం. దీని ఆగటం.” -11:41

# భౌగోళిక ఆధారాలు

ప్రస్తుత కాలంలో భౌగోళిక శాస్త్రం (geology) గురించి అత్యధికంగా పరిశోధనలు జరిగాయి. ఈ పరిశోధన పరిణామంగా ఒక వాస్తవం వెలుగులోకి వచ్చింది. అదేమిటంటే, ఇరాక్, తుర్కియేల నడుమ మధ్యలో ఉన్న ప్రాంతంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం ఒక పెద్ద జలప్రళయం వచ్చింది. ఈ జల ప్రళయం తీవ్రత ఎంతగా ఉండిందంటే, ఆ కాలంలోనే మొత్తం మానవాళిని పూర్తిగా నాశనం చేసేసింది. ఈ అంశంపై అనేక వ్యాసాలు ముద్రితమయ్యాయి. వాటిలో నుంచి ఒక ముఖ్య పరిశోధన ఈ క్రింది పుస్తకం రూపంలో అచ్చు అయ్యింది. దానిని ఇద్దరు సంకలనకర్తలు తయారు చేశారు.

Noah’s Flood: The New Scientific Discoveries About the Event that Changed History, by William Ryan and Walter Pitman, Published: 1999 by Simon & Schuster, USA, 320 pages

ఈ పరిశోధనల ద్వారా వేల సంవత్సరాల క్రితం ఒక పెద్ద జలప్రళయం వచ్చిందని శాస్త్రీయంగా నిరూపితం అయింది. కానీ, పరిశోధన కారులు తమ సెక్యులర్ మనస్తత్వం కారణంగా విభిన్న జాతులలోనూ అదేవిధంగా బైబిల్లోనూ ప్రస్తావించబడిన ఈ చారిత్రక సంఘటన ఈ జలప్రళయం ఆధారంగానే రూపొందించబడిందని తెలియజేశారు. వారి దృష్టిలో ఒక చారిత్రక సంఘటనకు ఈ కథా రూపం (mythicization) ఇవ్వటం జరిగిందని వారి భావన. కాని, ఈ భౌగోళిక పరిశోధనల ద్వారా బైబిల్ ఖురాన్‌లలో ఉన్న చారిత్రక జల ప్రళయ సంఘటన వాస్తవమేనని నిరూపితమవుతుందని చెప్పడమే సరైనది.

వాస్తవం ఏమిటంటే, బైబిల్ ఖురాన్ లు అవతరించినకాలంలో మనువు, అతని కాలంలో

సంభవించిన జలప్రళయం గురించి చారిత్రాత్మకంగా ఏమీ తెలియదు. అయితే, 54:15 ప్రకారం మనువు నావ భవిష్యత్తులో కనిపిస్తుందని, అది మనువు వ్యవహారంలో చారిత్రక నిర్ధారణ చేస్తుందని ఖురాన్లో తెలపడం జరిగింది.

ఇలాంటి పరిస్థితులలో భౌగోళిక పరిశోధన ద్వారా నిర్ధారించబడిన విషయం, బైబిల్ ఖురాన్లకు చారిత్రాత్మక ధృవీకరణ (historical verification) గా భావించాలే గాని, దీనికి వ్యతిరేకంగా ప్రాచీన కాలంలో వచ్చిన జలప్రళయం ఆధారంగా జనాలు కట్టుకథలు తయారు చేసుకున్నారని భావించరాదు.

Discovery of human artifacts below Surface of Black Sea backs Theory by Columbia University Faculty of Ancient Flood, by SuzanneTrimel, Columbia University, NYC: Columbia University marine geologists William B.F. Ryan and Walter C. Pitman 3rd inspired a wave of archaeological and other scientific interests in the Black Sea region with geologic and climate evidence that a catastrophic flood, 7,600 years ago, destroyed an ancient civilization that played a pivotal role in the spread of early farming into Europe and much of Asia. The National Geographic Society offered astonishing evidence on wednesday (9-13-00) to support Ryan's and Pitman's theory: the discovery of well-preserved artifacts of human habitation more than 300 feet below the Black Sea surface, 12 miles off the Turkish coast. "This is stunning confirmation of our thesis" Dr. Ryan said from his office at Columbia's Lamont-Doherty Earth Observatory on Tuesday. "This is amazing. it's going to rewrite the history of ancient civilizations, because it shows unequivocally that the Black Sea flood took place and that the ancient shores of the Black Sea were occupied by humans." Inspiring a re examination of the role of climate in human history, Drs. Ryan and Pitman's findings in 1996

suggested that the terrifying and swift flood may have cast such a long shadow on succeeding cultures that it inspired the biblical

story of Noah’s ark. Drs. Ryan and Pitman argued their provocative theory in a 1999 book,, Noah’s Flood: The New Scientific Discoveries about the EventThat Changed History” (Simon & Schuster). Ryan andPitman theorized that the sealed Bosporus strait, which acted as a dam between the Mediterranean and Black Seas, broke open when climatic warming at the close of the last glacial period caused icecaps to melt, raising the global sea level. With more than 200 times the force of the Niagara Falls, the thundering water flooded the Black Sea, then no more than a large lake, raising its surface up to six inches per day and swallowing 60,0000 square miles in less than a year. (www.earth.columbia.edu)

## చారిత్రక పాఠము

సెక్యులర్ పండితులకు జలప్రళయం లేదా అరారత్ పర్వతం మీద నావను కనుగొనడం కేవలం చరిత్రకు చెందిన ఒక సబ్జెక్టు మాత్రమే. కానీ ఖురాన్ దఅష్టిలో అది పూర్తి మానవులకు చాలా పెద్ద పాఠం స్థాయిని కలిగి ఉంది.

ప్రవక్త నూహ్ కాలంలో వచ్చిన జల ప్రళయం భవిష్యత్తులో రాబోయే మహాప్రళయాన్ని ముందుగానే గుర్తుచేస్తుంది. ఈ పరిశోధన జనాలకు ఆ సమయం రాకముందే అప్రమత్తంగా ఉండాలని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపే హెచ్చరిక వంటిది.

మనువు చరిత్రకు పూర్వ కాలానికి చెందిన ప్రవక్త. అందువలన సంకలిత చరిత్రలో ఆయన గురించి ప్రస్తావన లేదు. కానీ మనువు నావను 54: 15 ప్రకారం రాబోయే తరాలకు సూచనగా అవ్వాలని దేవుడు సురక్షితంగా ఉంచాడని ఖురాన్లో తెలపడం జరిగింది. జల ప్రళయం ఆరారత్ పర్వతం మీద నావను కనిపెట్టడం అనేవి ఖురాన్లోని ఈ పాఠానికి ఒక చారిత్రక ధ్రువీకరణ (historical verification) స్థాయిని కలిగి ఉంది.

# చరిత్ర పాఠ్యాంశం

ఒక సుధీర్ఘ ఉల్లేఖనంలో దైవదూత నోటి వెంట ఈ పదాలు వెలువడ్డాయి.

“ముహమ్మద్ మానవుల నడుమ వ్యత్యాసం చూపుతాడు.” -సహి బుఖారి 7281

ఈ హదీస్ కు అర్థం ఏమిటంటే అల్లాహ్, ఒక వర్గానికి బహుమతులు ఇచ్చి, మరో వర్గాన్ని శిక్షించడం కోసం ప్రవక్త ముహమ్మద్ ద్వారా పుణ్యాత్ములను, పాపాత్ములను వేరు చేయడం జరుగుతుంది.

ఇది కేవలం ఇస్లాం ప్రవక్తకు మాత్రమే ప్రత్యేకించబడిన విషయం కాదు. ఇతర ప్రవక్తలందరి వ్యవహారం కూడా ఇంతే. సర్వేశ్వరుడి తరపునుండి వచ్చిన ప్రవక్తలు అందరి ఉద్దేశం ఒక్కటే. అదేమిటంటే, జనాలను ఒకరి నుండి మరొకరిని క్రమబద్ధీకరించే ఉద్యమం నడిపటం, తద్వారా పుణ్యాత్ములను, పాపాత్ములను వేరు చేయడం. ఎందుకంటే ఆ తర్వాత ఒక తెలిసిన వాస్తవంగా జనాలకు స్వర్గం లేదా నరక నిర్ణయం జరగాలని.

భవిష్యత్తులో దేవుని ప్రణాళికకు గురించే చారిత్రక జ్ఞాపిక (historical reminder) గా పని చేసేందుకు గాను ప్రాచీన కాలములో విచ్చేసిన ప్రవక్తలలో కనీసంలో కనీసం ఇద్దరు ప్రవక్తలు ఈ విధమైన చారిత్రక సాక్ష్యాన్ని (historical evident) వదిలి వెళ్లారు.

ఈ విషయంలో మోషేకు చెందిన చారిత్రక ఉదాహరణ ఒకటి ఉంది. మోషే ప్రాచీన ఈజిప్టులో తన సందేశ కార్యాన్ని నిర్వర్తించారు. దాని పరిమాణంగా చివరికి వారు రెండు వర్గాలుగా విడిపోయే సమయం వచ్చేసింది. అందులో ఒకటి మోషే సందేశాన్ని స్వీకరించిన బనీ ఇస్రాయిల్ వంశస్తులదైతే, రెండో వర్గం ఫిరోన్, అతని సహచరులది. వారు మోషే సందేశాన్ని నిరాకరించారు. దీని తర్వాత దైవ నియమావళి ప్రకారం మోషేను, అతని సహచరులను వేరు చేసి రక్షించడం జరిగింది. ఫిరోను అతని సహచరులను సముద్రంలో ముంచి వేయడం జరిగింది.

ఈ వ్యవహారం గురించి ప్రస్తావిస్తూ, ఆ చివరి ఘడియ విచ్చేసినప్పుడు, ఫిరౌన్ మునుగుతుండగా

సర్వేశ్వరుడు ఇలా సెలవిచ్చాడు.

“కాబట్టి ఈరోజు, నీవు నీ తర్వాతి తరాలకు గుణపాఠం అయ్యే నిమిత్తం నీ శవాన్ని మాత్రమే రక్షిస్తాము.” -10:92

సర్వేశ్వరుడు చేసిన ఈ భవిష్యవాణి నెరవేరింది. మోషే సమకాలీనుడైన ఫిరోన్ శవాన్ని మమ్మిఫికేషన్ (mummification) ద్వారా ఈజిప్ట్ పిరమిడ్లో సురక్షితం చేయడం జరిగింది. 19వ శతాబ్దపు చివర్లో కొంతమంది పాశ్చాత్య నిపుణులు, పిరమిడ్ లో ఉన్న ఫిరౌను శవాన్ని తీసి కార్బన్ డేటింగ్ (carbon dating) ద్వారా అది ఏ కాలానికి చెందినదో గుర్తించారు. ఆ శవం మోషే కాలానికి చెందినదే అని తెలిసింది.

ఫిరౌను శవం ఈ విధంగా సురక్షితంగా ఉండటం మామూలు విషయం కాదు. అదో చారిత్రక సంఘటనకు సూచనాత్మక ఉదాహరణ. ఈ రోజు సగం ఖాహిరా మ్యూజియం (ఈజిప్టు) లో సురక్షితంగా ఉంది. చివరికి మనిషికి ఏమవనున్నదో అనే విషయం గురించి అది మౌనంగానే తెలుపుతుంది. అదేమిటంటే, దేవుని ప్రణాళిక రిత్యా పుణ్యాత్ములను, పాపాత్ముల నుండి వేరు చేసి వారికి శాశ్వత స్వర్గంలో గౌరవప్రద స్థానం ఇవ్వడం జరుగుతుంది. పాపాత్ములను శాశ్వత నరకంలో హేయమైన జీవితం గడపడం కోసం విడిచిపెట్టడం జరుగుతుంది.

ఇలాంటిదే రెండో ఉదాహరణ మనువు నావకు చెందినది. మనువు ప్రాచీన ఇరాక్ (Mesopotamia) లో వచ్చారు. ఆయన అక్కడి జనాలకు సుదీర్ఘ కాలం పాటు “దేవుడు మిమ్మల్ని పుట్టించి స్వేచ్ఛగా వదిలిపెట్టలేదు, ఆయన మిమ్మల్ని పరీక్షిస్తున్నాడు. ఎవడు తన స్వేచ్ఛను సక్రమంగా వినియోగిస్తున్నాడు ఎవడు అక్రమంగా వినియోగిస్తున్నాడు నిశితంగా చూస్తున్నాడు” అని హెచ్చరించేవారు.

పరీక్షా సమయం ముగిసిపోయిన తర్వాత భగవంతుడి నిర్ణయం ప్రత్యక్షమవుతుంది. మంచివారిని, చెడ్డవారిని వేరు చేయడం జరుగుతుంది. ఆ తర్వాత మంచి వారికి స్వర్గ ప్రవేశం లభిస్తుంది, చెడ్డవారికి నరకం.

జల ప్రళయానికి పూర్వం మనువు ప్రవక్త, సర్వేశ్వరుడి అజ్ఞానుసారం ముందుగానే ఒక పెద్ద నావని నిర్మించారు. మనువును, ఆయనను విశ్వసించిన వారును నావాలో ప్రయాణించారు. వీరంతా జల ప్రళయ ఉపరితలం మీద నావ ద్వారా తేలుతూ సంరక్షించబడ్డారు.

అప్పుడు సర్వేశ్వరుడు చెప్పిన మాటలు ఖురానులో ఈ క్రింది విధంగా నమోదు చేయడం జరిగింది.

''ఓ నూహు! మా తరఫునుండి ప్రశాంతంగా దిగు. నీపైన, నీతోటి వారిపైన శుభాలు కలుగుతాయి. ఇంకా అనేక సమూహాలకు కూడా మేము తప్పకుండా లాభం చేకూర్చుతాము. కాని తర్వాత వారికి మా తరపున బాధాకరమైన శిక్ష కూడా పడుతుంది.'' - 11 : 48

ఇది 5000 ఏళ్ల క్రితం నాటి మాట. అప్పుడు ఈ ప్రపంచంలో నాగరికత అనేది లేదు, ఏ టెక్నాలజీ కూడా లేదు. ఈ విషయం బైబిల్, ఖురాన్లలో తెలపబడినప్పటికీ దీనిని జనాలు ఒక మతపరమైన పుక్కిటి పురాణం (religious myth) గా భావించేవారు. కానీ వింతైన విషయం ఏమిటంటే 20వ శతాబ్దం చివర్లో ఈ రెండు సంఘటనలు ప్రజలకు తెలిసాయి. ఒక వైపేమో ఇరాక్, సిరియాల ప్రాంతంలో అక్కడ జల ప్రళయం సంభవించినట్లు ఆనవాళ్ళు దొరికాయి. మరోవైపు భారీ మంచు కింద ఖననమైన మనువు నావ మంచు కరగడం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనా తుర్కియే కి తూర్పు సరిహద్దులో ఉన్న పర్వత శిఖరాన జరిగింది.

20 శతాబ్దం సగ కాలం వరకు ఈ పూర్తిగా వ్యవహారాన్ని ఒక కట్టు కథగా భావించడం జరిగేది. కానీ ఇప్పుడు కేవలం చారిత్రక సాక్షాల ఆధారంగా ఆ ప్రాంతంలో ఇదివరకు ఎన్నడు రానటువంటి, ఇకపై ఎప్పుడు కూడా సంభవించినటువంటి గొప్ప ప్రళయం వచ్చిందని అంగీకరించడం జరిగింది. ఈ క్రమంలో తఫ్సీరె మాజిదిలోని ఒక పాద సూచికను ఇక్కడ నకలు చేయడం జరుగింది.

The story of Noachion deluge, so long dismissed as legendary, has at last come to be recognized as'hisotorical disaster for which material evidence has been found in the soil of Ur. (Woolly, 'Abraham' p. 170)

Archaelogical evidence has established the reality of the Flood. (Marston, ‘The Bible Comes Aline’, p. 33)

Both Sumerian and Hebrew legends speak of a flood which destroyed the habitable world as they knew it. (Lt. Col. Wagstaff, a distinguished explorer)

మనువు నావ వ్యవహారం కూడా ఇంతే. ప్రాచీన కాలంలో మతపరమైన పుక్కిటి పురాణంగా భావించడం జరిగేది. కానీ ఇప్పుడు అదొక చారిత్రక సంఘటన అయ్యింది.

తుర్కియే తూర్పు సరిహద్దును ఉన్న పర్వత శ్రేణి పైన ఏ వ్యక్తి అయినా సరే, విమానయానం చేసి ఆ నావను చూడగలడు. దాదాపు ఆ స్థలం పర్యాటక పటం (%శీబతీఅర్ ఝుజూ%) లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని దక్కించుకునే సమయం అతి త్వరలోనే రానున్నది. తుర్కియే గవర్నమెంట్ ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దే ప్రణాళిక చేస్తుందని వార్తలు వస్తున్నాయి.

ఇస్లాం బోధనల ప్రకారం, మానవ చరిత్ర ముగింపు సమయం ఆసన్నమైనప్పుడు, పరలోక దశ ప్రారంభమవగా ఇస్రాఫిల్ అనే దూత శంఖం పూరిస్తాడు. ఈ శంఖారావం రూపంలో నవీన దశ రాక గురించి ప్రకటన జరుగుతుంది. మనువు నావ ప్రత్యక్షత ఇలాంటి ఒక సంఘటనే. కాకపోతే ఒక్కటే తేడా. అదేమిటంటే, ఇస్రాఫీలు శంఖం ద్వారా ఏ వాస్తవమైతే శబ్ద రూపంలో ప్రకటించడం జరుగుతుందో, అదే వాస్తవాన్ని మౌనభాషలో మనువు నావ రూపంలో ప్రకటించడం జరిగింది.

Two members of the search team that claims to have found Noah’s Ark on Mount Ararat in Turkey responded to skepticism by saying that there is no plausible explanation for what they found other than it is the fabled biblical boat that weathered a storm that raged 40 days and 40 nights and flooded the entire Earth. Noah’s Ark Ministries International (NAMI) held a press conference April 25, 2010 in Hong Kong to present their findings and say they were 99.9 percent sure. that a wooden structure found at a 12,000-ft.

elevation and dated as 4,800 years old was Noah’s Ark. Noah’s Ark Ministries International is a subsidiary of Hong Kong-based Media Evangelism Limited, founded in 1989 to publish multimedia for evangelizing. “We don’t have anything to hide.”says Clara Wei, who is a team member. She says that massive wooden planks, some 20 meters long, were found in wooden rooms and hallways buried in the ice atop Mount Ararat in Eastern Turkey. People could not carry such heavy wood to such a height, nor can vehicles access such a remote location on the mountain. Turkish officials from Agri Province, the location of Mount Ararat, also attended this week’s press conference in Hong Kong. Lieutenant governor Murat Güven and Cultural Ministries Director Muhsin Bulut, both provincial officials, believe the discovery is likely Noah’s Ark, according to the announcement posted on the team’s website. Culture and Tourism Minister of Turkey, Ertugrul Gunay, welcomed the finding and said it could boost tourism, according to local newspaper today%µ%s Zaman. (www.csmonitor.com)

## 16. మనువు నావ లేక దాబ్బహ్

ఖురాన్ లోని సూరె నమల్లో ఒక వాక్యం వచ్చింది. దాని అనువాదం ఈ క్రింది విధంగా ఉంది.

“మా మాట నెరవేరే సమయం వారిని సమీపించినప్పుడు, మేము వారి కొరకు భూమి నుండి ఒక జంతువును తీస్తాము. అది వారితో ఇలా మాట్లాడుతుంది. “ప్రజలు మా వాక్యాలను విశ్వసించలేదు.” -28:82

ప్రళయం కంటే ముందు ఒక దాబ్బహ్ ప్రత్యక్షమవుతుందని ఖురాన్, హదీసులలో తెలపడం జరిగింది. దాబ్బహ్ ప్రత్యక్షత అనేది మానవ చరిత్రకు చెందిన ఒక దశ ముగిసిపోయి మరో దశ ప్రారంభానికి సూచన అవుతుంది. దాబ్బహ్ ప్రత్యక్షత ఆచరణాత్మకంగా యావత్ మానవాళి కి చివరి సంపూర్ణ సత్య నిరూపణ లాంటిది. దీని తర్వాత మనువు ప్రవక్త కాలంలో జరిగిన సంఘటనే

ఇంకాస్త ఎక్కువ పరిమాణంలో పరిణమిస్తుంది. అంటే, మళ్లీ ఒక పెద్ద తుఫాను ద్వారా మానవులలో నుంచి పుణ్యాత్ములను కాపాడుకొని పాపాత్ములను వినాశనం పాలు చేయడం. కాకపోతే అది ప్రళయ తుఫాను.

హదీసు గ్రంథాలలో దాబా గురించి వచ్చిన ఉల్లేఖనాలలో అన్నిటికంటే ప్రామాణికమైనది, ఆమోదయోగ్యమైనది సహీ ముస్లిం లోని 158 హదీసులో వచ్చిన ''ప్రళయం కంటే ముందు ఒక దాబ్బహ్ బయల్పడుతుంది'' అని చెప్పబడిన ఉల్లేఖనమే.

ఇతర ఉల్లేఖనాలలో వచ్చిన ఏ విషయము ఈ ఉల్లేఖనంలో లేదు. ఉదాహరణకు దాబ్బహ్ వెంట మోషే చేతి కర్ర, సొలోమోను ఉంగరం వగైరా... ఈ మిగతా ఉల్లేఖనాలలో చాలా వైరుధ్యం కానవస్తుంది. అందుకోసమే సైద్ధాంతిక పండితులు సహీ ముస్లిం లోని ప్రస్తావిత ఉల్లేఖనం మినహాయించి మిగతా ఉల్లేఖనాలను సర్వసాధారణంగా బలహీనమైనవిగా,ను కల్పితమైనవిగాను తెలియజేశారు. ఉదాహరణకు ఇమామ్ రాజీ, అల్లమా ఆలూసీ, అల్లమా అల్బానీ వగైరా.. ఈ విషయంలో దాబ్బహ్ను కేవలం దాబ్బహ్ అనే అర్థంలో తీసుకోవడమే సరైన విధానం. ఇక దీనికి సంబంధించిన మిగతా వివరాలన్నీ నమ్మశక్యం కానివిగా భావించి వాటిని నిర్లక్ష్యం చేయాలి.

## దాబ్బహ్ పరిశోధన

దాబ్బహ్ అనే పదానికి ప్రాకులాడేది (creeper) అని శాబ్దిక అర్థం. అయితే, వాడుక రిత్యా దాబ్బహ్ అనే పదం కేవలం జంతువులకే ప్రత్యేకించబడలేదు. అది ప్రాకులాడే వేగంతో నడిచే ఏ వస్తువు కోసమైనా వాడటం జరుగుతుంది. ఈ వాడుక అరబీలోనే కాక అరబ్బేతర భాషలోనూ కనిపిస్తుంది.

ఉదాహరణకు ''దబ్బల్ షరాబ ఫీ అరూఖ'' (సారాయి ప్రభావం నరాలలో ప్రాకింది ), ''దాబ్బుస్సుఖమ్ ఫిల్ జిస్మ్'' (దేహంలో రోగం ప్రాకింది). ఒక ప్రత్యేక యుద్ధ పరికరాన్ని కూడా దాబ్బహ్ అనడం జరుగుతుంది.

దబాబ అనే పదం ప్రాచీన కాలం నుండి వినియోగంలో ఉంది. ఆ కాలంలో శత్రువు కోటకు చేరుకోవడం కోసం తిరగేసిన ఆంగ్ల అక్షరమైన “U”(inverted U) ఆకారంలో ఒక బండిని తయారు

చేసేవారు. దాని కింద చక్రాలు తగిలించి ఉండేవి. సైనికుడు దానిలోకి ప్రవేశించి, చక్రాల సహాయంతో దానిని నడుపుతూ కోట గోడల దాకా చేరుకునేవాడు. ఆ తర్వాత కోట గోడలో రంధ్రం చేసి కోటలోకి ప్రవేశిస్తాడు. ఈ యుద్ధ పరికరాన్ని దబాబ అనడం జరిగేది.

నేటి యాంత్రిక యుగంలో కూడా దబాబ అనే ఈ ప్రాచీన టెక్నిక్ ప్రబలంగా వినియోగంలో ఉంది. ఈ నియమాలను అనుసరించి ప్రస్తుత కాలంలో యుద్ధ ట్యాంకులు తయారు చేయడం జరిగింది. నేటి యుద్ధ ట్యాంకులను కూడా దబాబ అనడం జరుగుతుంది. అంటే, చక్రాల ద్వారా నడుస్తూ శత్రువు కోటలోకి చొచ్చుకుపోయే యుద్ధ వాహనం అని అర్థం. దబాబ వివరణలో ఇదే విషయం అరబీ నిఘంటువు లోనూ వస్తుంది.

ప్రాకడం అనే ఈ పదం ప్రతి భాషలోనూ దాని విస్తృత అర్థంలో వినియోగించబడుతుంది. ఉదాహరణకు దట్టమైన పొగ మంచులో రైలు నెమ్మదిగా నడుస్తుంటే, చూసేవారు దానిని ట్రైన్ మెల్లగా పాకుతూ పోతుంది అని అంటారు. అమెరికాకు చెందిన నవల కారుడైన జేమ్స్ బాల్డ్విన్ (James Baldwin) తన నవలలో ఒక నావ గురించి “పాత నావ నీటిపై నత్త వేగంతో ప్రాకుతుంది” అని రాశాడు.

The old boat creaps over the water no faster than Snail.

వారిని శిక్షించే మాట ఖరారు అయినప్పుడు, మేము వారి కోసం భూమి నుండి ఒక జంతువును వెలికి తీస్తాము. అది వారితో మాట్లాడుతుంది. ఎందుకంటే ప్రజలు మా ఆయతులను నమ్మేవారు కారు. 27:82

ఈ వాక్యంలోని మొదటి భాగం సర్వేశ్వరుడి తీర్పుకు సంబంధించినది. అంటే ఇహ లోకంలో మానవ చరిత్ర ముగింపు గురించి సర్వేశ్వరుడు నిర్ణయం తీసుకున్నప్పుడు దాబ్బహ్ బహిర్గతమవుతుంది. ఈ వాక్యం లోని రెండవ భాగం సహజ స్థితికి సంబంధించినది. అంటే ప్రకృతి కారణాల రిత్యా దాబ్బహ్ పై కప్పబడిన మంచు కవర్ (cover) తొలగిపోయే పరిస్థితులు జనించడం.తద్వారా అది పూర్తిగా జనాల ముందు బహిర్గతమవుతుంది.

ఈ వాక్యంలోని మూడో భాగం మానవులకు సంబంధించినది. అంటే ఇది జరిగినప్పుడు, ఈ

సంఘటన గురించి దాని చరిత్ర గురించి ప్రజలకు చెప్పడం. ఈ సంఘటనలో ఉన్న పాఠం గురించి జనాలకు తెలియజేయాలి. ఈ వాక్యంలోని మూడవ భాగంలో మానవునికి సంబంధించి మరో కోణం ఏమిటంటే, ఖురాన్ ను విశ్వసిస్తున్న వారు ఆ సమయంలో లేచి ఖురాన్ను జనాలందరికి అందజేయాలి. ఎందుకంటే, దాబ్బహ్ (మనువు నావా) ప్రత్యక్షత ఖురాన్లో చెప్పబడిన భవిష్యవాణిని సత్యమని నిరూపిస్తుంది.

ఈ సంఘటనలో జనాల కోసం ఖురాన్ని దైవ గ్రంధం గా భావించి చదవాలని, తద్వారా సర్వేశ్వరుడి తరపునుంచి దైవ ప్రవక్తల ద్వారా అందిన సందేశాన్ని ఒక నిరూపిత సాక్షంగా అంగీకరించాలని సందేశం ఇవ్వడం జరిగింది.

## నావనే ఎందుకు ఎంచుకోవడం జరిగింది?

ఇస్రాఫిల్ శంఖారావం ప్రళయం గురించిన అలంకారిక ప్రకటన. అయితే, నోవాహు నావ (దాబ్బహ్) ప్రళయం గురించి మౌన ప్రకటన. ఏ వాస్తవాన్ని అయితే ఇస్రాఫీల్ శంఖం ధ్వని రూపంలో ప్రకటిస్తున్నదో అదే వాస్తవం మౌనభాషలో నోవహు నావ ద్వారా ప్రకటితం అవుతుంది.

ఆ లక్ష్యం కోసం నావనే ఎందుకు ఎన్నుకోవడం జరిగింది అనేది ఇప్పుడున్న ప్రశ్న. ఈ క్రింది అంశాలపై దృష్టి సారించినట్లయితే, ప్రాచీన కాలంలో ఈ లక్ష్యం కోసం నావ ఎంపికే అన్నిటికంటే ఉత్తమమైన మార్గం అని తెలుస్తుంది.

1) అల్లాహ్ సాంప్రదాయం ప్రకారం నావ కోసం ఒక మారు పేరు (disguised name) అవసరం అయ్యింది. నావకు దాబ్బహ్ రూపంలో మారుపేరు సులభంగా లభిస్తుంది.

2) ఆ లక్ష్యం కోసం తూఫానులో ఈదుతూ ఒక చోట నుండి మరోచోటికి వెళ్లగలిగే ఒక వస్తువు అవసరమైంది. ఈ లక్ష్యం కేవలం నావ ద్వారం మాత్రమే నెరవేర గలదు.

3) ఆ పనిలో కొందరిని కాపాడి మరికొందరిని వినాశనం పాలు చేయడం కూడా కేవలం నావ ద్వారానే అవుతుంది.

4) అందుకు గాను, వేల యేండ్ల వరకు మంచు కింద ఖననమైపోయి తర్వాత ప్రత్యక్షమై

జనాల ముందుకు రావడం కోసం ఒక వస్తువు అవసరమయింది.

5) నావకు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, రసాయనిక చర్య ద్వారా శిలాజం (fossil) గా మారి సురక్షితంగా ఉండి, తర్వాతి తరాలకు ఒక సూచనగా మారడం.

పై లక్షణాలని నావకు ఉండేవి. ఇంకా ఏమిటంటే, అల్లాహ్ ఇల్తిబాస్ (గోప్యత) సంప్రదాయం ప్రకారం దాబ్బాహ్ రూపంలో ఒక మారుపేరు పొందేందుకు అర్హమైన ఏకైక వస్తువు నావనే. అల్లాహ్ సంప్రదాయం ప్రకారం నావకు గురించిన సూచన నావా పేరుతోనే చేయడం అల్లాహ్ ఉద్దేశం కాదు. కానీ ఈ సూచన కేవలం యోచన చేయడం ద్వారా అర్థం చేసుకోవడం కోసం ఒక పరోక్షమైన పేరు అవసరం అయ్యింది. దీనికి దాబ్బాహ్ అనేదే సరైన పేరు. ఎందుకంటే దాబ్బహ్ అంటే శాబ్ధిక అర్థం ప్రాకులాడేది. నావ కూడా నీటి పై ప్రాకుతుంది.

"సమయం సమీపించినప్పుడు మేము జనాల కోసం భూమి నుండి ఒక దాబ్బాహ్ను తీస్తాము." -28:82

ఈ వాక్యాలు అసలు సంఘటన గురించి చాలా గొప్పగా చెబుతున్నాయి. ఆ సంఘటన ఏమిటంటే, నావ మీద చాలా మందమైనా మంచి పొర పేరుకుంది. మళ్లీ గ్లోబల్ వార్మింగ్ యుగంలో మంచు కరగడం ప్రారంభమై మెలమెల్లగా బహిర్గతమైంది. ప్రాకులాడే వస్తువు భూమి నుండి బయలు పడటం అనే ఈ సంఘటనను నావ అక్షరాల చిత్రీకరిస్తుంది.

ఖురాఎలో దాబా ప్రస్తావన వచ్చిన చోట అది కేవలం జనాలతో సంభాషిస్తుంది అని మాత్రమే తెలియజేయడం జరిగింది. ఇంకా, జనాలు అల్లాహ్ ఆయాతులను (సూచనలను) విశ్వసించలేదు అనే సమాచారం ఇవ్వడం జరిగింది. ఖురాన్ లో దాబ్బాహ్ గురించి ఇంతే తెలియజేయడం జరిగింది. దాబ్బాహ్ మాటలు విన్న తర్వాత జనాలంతా వాటిని నమ్ముతారని ఖురాన్లో ఎక్కడా చెప్పబడలేదు. దాబా జనాలతో సంభాషిస్తుంది అని ఖురాన్ ద్వారా నిరూపితం అవుతుంది. అంతే కానీ, దాబ్బాహ్ మాటలు విని జనాలు విశ్వాసులు అవుతారని ఖురాన్ లో ఎక్కడా లేదు.

దీని ద్వారా తేలిందేమిటంటే, దాబ్బాహ్ (నోవాహు నావ) ఏ స్వభావాన్ని అయితే నోవహు కాలములో కలిగి ఉండిందో, అదే స్వభావాన్ని రెండోసారి ప్రత్యక్షమైనప్పుడును కలిగి ఉంటుంది.

ప్రవక్త నోవాహు సందేశ ప్రచారం ద్వారా చాలా తక్కువ మంది విశ్వసించారు. అదేవిధంగా, తర్వాత కాలంలో కూడా అదే జరుగుతుంది. అంటే రెండోసారి కూడా కేవలం కొంతమంది మాత్రమే దాబ్బాహ్ ద్వారా ప్రభావితులవుతారు. అత్యధికులు నిర్లక్ష్యం వహిస్తారు.

వాస్తవం ఏమిటంటే తర్వాతి కాలంలో దాబ్బహ్ (నోవాహు నావ) ప్రత్యక్షత కేవలం ఒక ప్రకటన కోసమే జరుగుతుంది. అంతేకానీ, దాని పరిణామంగా జనాలందరూ విశ్వసించేసి, ఈ ప్రపంచంలో దైవాన్ని తిరస్కరించేవాడు ఒక్కడు కూడా మిగలడు అనేది ఎన్నటికీ జరగదు.

# ప్రవక్తల స్మారక చిహ్నాలు

ప్రవక్త నూహ్ నుండి ప్రవక్త మొహమ్మద్ కొరకు చాలామంది ప్రవక్తలు ఈ భూమి మీదికి వచ్చారు. వారిలో నుంచి ముగ్గురు ప్రవక్తల భౌతికస్మారక చిహ్నాలు నేటి కూడా ప్రపంచంలో ఉన్నాయి. వారు నోవాహు అబ్రహాము మొహమ్మద్. ఈ ముగ్గురు ప్రవక్తల భౌతిక చిహ్నాలు సందేశ కార్యానికి చెందిన మూడు కాలాల గురించి సూచనాత్మకంగా తెలియజేస్తున్నాయి. మొదటి సూచన నోవాహు చెందినది. అది నావ రూపంలో నేడు కూడా ఉనికిలో ఉంది. ఈ నావ, మానవులను ఇట్టే వదిలివేయడం జరగదని, మానవులందరిని చివరికి రెండు వర్గాలలో విభజించడం జరుగుతుందని సూచనాత్మకంగా తెలియజేస్తుంది.

ఈ విభజన జనాల రికార్డు (record) ను బట్టి ఉంటుంది. మంచి రికార్డు ఉన్న వాళ్లకి స్వర్గ నిర్ణయం జరుగుతుంది. చెడ్డ రికార్డు ఉన్న వాళ్లకి నరక నిర్ణయం జరుగుతుంది. రెండవ భౌతిక చిహ్నాం ప్రవక్త ఇబ్రహీం కు చెందినది. అది కాబా రూపంలో నేడు కూడా మక్కాలో ఉంది.

కాబా సూచనాత్మకంగా ఒక అసాధారణ ప్రణాళిక (extraordinary planning) కు చెందిన స్మారక చిహ్నాం. అక్కడ ఎడారి ప్రాంతంలో ప్రవక్త ఇబ్రహీం తన భార్య హాజీరాను, తన కుమారుడైన ఇస్మాయీల్ను స్థిరపరిచారు. ఆ తర్వాత తరాల తరబడి సాగిన సంతానోత్పత్తి ద్వారా ఇస్మాయిల్ వంశం తయారయింది. ప్రవక్త ముహమ్మద్, ఆయన సహచరులు ఈ వంశం నుండే ఎన్నుకోబడిన వారు. అదొక సాధారణ బృందం, దానిని ఒక ప్రాచ్య వాది హీరోల జాతి (a nation of heroes) అన్నాడు.

మూడవ భౌతిక స్మారకం ముహమ్మద్ ప్రవక్తకు చెందినది. అది మదీనాలో, మస్జిదె నబవి రూపంలో ఉంది. అందులో ముహమ్మద్ ప్రవక్త వారి సమాధి కూడా ఉంది.

ప్రవక్త ముహమ్మద్, ఆయన సహచరుల అసాధారణ ప్రయత్నం ద్వారా మానవ చరిత్రలో ఒక నూతన శకం ప్రారంభమైంది. ఈ నూతన శకాన్ని షిర్క్ దశకు ముగింపు, ఏకేశ్వరోపాసన దశకు ఆరంభం అని చెప్పవచ్చు. మొహమ్మద్ ప్రవక్త, ఆయన సహచరులు మానవ చరిత్రలో ఒక నూతన ప్రక్రియ (process) ను ప్రారంభించారు. దీని పరిణామంగా ఒక విప్లవాత్మక సంఘటన జరిగింది. దానినే ఖురాన్లో 48:38 ప్రకారం ధర్మానికి ఆధిక్యత అనడం జరిగింది.

ధర్మాధిక్యత అంటే అదేదో రాజకీయ ఆధిక్యత కాదు. ఇది విస్తృత స్వభావం కలిగిన మరింత సమగ్ర వ్యక్తీకరణను సూచిస్తుంది. దీని పరిణామంగా అవకాశాల విస్ఫోటనం (opportunity explosion) అనబడే విశ్వవ్యాప్త సంఘటన ఉనికి లోకి వచ్చింది.

ప్రవక్త ముహమ్మద్, ఇంకా ఆయన సహచరుల ద్వారా చరిత్రలో మొదలైన ప్రక్రియ (process) క్రీ.శ. 21వ శతాబ్దంలో తన అంతిమ దశకు చేరుకుంది. ఈ విప్లవానికి విభిన్న కోణాలు ఉన్నాయి. ఉదాహరణకు మత స్వేచ్ఛ, ఏకేశ్వరోపాసనకు అనుకూలంగా శాస్త్రీయ ఆధారాలు, గ్లోబల్ కమ్యూనికేషన్, గ్లోబల్ మొబిలిటీ, ప్రింటింగ్ ప్రెస్, రాజకీయ అధికార వికేంద్రీకరణ (decentralization of political power), సంస్థల యుగం (age of institutions) వగైరా..

ఈ ఆధునిక అవకాశాలలో ఒకటి ఏమిటంటే, అది ఈ కొత్త పరిస్థితుల కారణంగా ప్రవక్త నూహ్ నావ ప్రత్యక్షమై జనాల ముందుకు వచ్చేసింది. అది వేల ఏళ్ల వరకు మంచి పొరల్లో ఖననమై ఉండేది.

## దాబ్బహ్ ప్రత్యక్షమవుట

ఖురాన్ లోని సూరే నమల్ లో ప్రళయం కంటే ముందు జరిగే ఒక సంఘటన గురించి ఈ క్రింది విధంగా తెలపడం జరిగింది.

మేము వారి కోసం భూమి నుండి ఒక జంతువును వెలికితీస్తాము. అది వారితో ఇలా మాట్లాడుతుంది. “ప్రజలు మా వాక్యాలను నమ్మేవారు కాదు.” -27:82

ఖురాన్ లోని ఈ వాక్యం 1400 సంవత్సరాల నుండి మరుగున పడి ఉంది. అయితే తాజాగా మనువు ఓడ గురించి వెలుగులోకి వచ్చిన సమాచారం దృశ్యా దాబ్బహ్ అంటే దాదాపు మహా ఋషి మనువు నావ అని ఊహించవచ్చు. అంటే నీటిపై తేలియాడే దాబ్బహ్. ఖురాన్ లో మనువు ఓడను ఒక సూచన అని తెలపడం జరిగింది. అదేవిధంగా ఖురాన్ లో దాబ్బాహ్ని కూడా ఒక సూచన అని చెప్పడం జరిగింది. మనువు ఓడ, దాబ్బాహ్ల నడుమ ఒక అర్థవంతమైన సారుప్యత కనిపిస్తుంది. మానవులకు భగవంతుని సృష్టి ప్రణాళిక (creation plan) ఏమిటన్నది తెలపడం కోసం మానవాళి ప్రారంభం నుండే ప్రతీ కాలంలో దైవ ప్రవక్తలను పంపే ఏర్పాటును దేవుడు చేశాడు. కానీ మానవుడు తన తల బిరుదు తనంతో ప్రవక్తలను పట్టించుకోలేదు. వారి పట్ల ఎంతగా నిర్లక్ష్యం వహించాడు అంటే, మానవజాతి లిఖిత చరిత్ర (recorded history)లో ప్రవక్తలను కనీసం చేర్చలేదు. అందువల్ల ప్రవక్తలు కేవలం విశ్వాసానికి సంబంధించిన అంశమయ్యారు. అంతేగాని చారిత్రాత్మకంగా నిరూపిత వాస్తవాల అంశం కాలేదు. దీని పరిణామంగా మానవుడు సృష్టి (creation) గురించి స్పష్టంగా తెలుసుకున్నాడు గాని సృష్టి ఉద్దేశాన్ని (purpose of creation) గురించి పూర్తిగా తెలుసుకోలేకపోయాడు.

ప్రస్తావిత ఖురాన్ వాక్యంలో ప్రళయం కంటే ముందు ఈ కల్పితాన్ని (myth) తొలగించడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కల్పితాన్ని తృంచే ఏకైక మార్గం ప్రవక్త చారిత్రక సూచన బయటపడటం. దాని ప్రస్తావట ఖురాన్, బైబిల్ రెండిటిలోనూ ఉంది. ఈ విధంగా మత విశ్వాసం శాస్త్రీయంగా ఆమోదింపబడిన విషయం అవుతుంది.

పైన చెప్పబడినట్టు దాబ్బాహ్కు ప్రాకులాడే జీవి అని శాబ్దిక అర్థం. మనువు ఓడా నీటిపై తేలాడే రవాణా సౌకర్యం. ఇది తుఫాను పై ప్రయాణం సాగిస్తూ తుర్కీయే సరిహద్దులోని అరారత్ (Ararat) కు చేరుకుంది.

నేడు 21వ శతాబ్దంలో మనువు ఓడ వ్యవహారం ఒక సంఘటనగా వెలుగులోకి వచ్చింది. అది పూర్తిగా వెల్లడయ్యే సమయం అతి త్వరలోనే వస్తుంది. ఆపై మీరు తిరస్కరించిన ప్రవక్త సంకేతం మీ ముందు స్పష్టంగా ఉందని మౌన భాషలో ప్రజలకు అది తెలియజేస్తాది.

ప్రవక్త నూహ్ ప్రత్యక్షంగా తన జాతికి, పరోక్షంగా యావత్ మానవాళికి దేవుని ప్రణాళిక ప్రకారం సృష్టి ఉద్దేశం (creation plan) ఏమిటి అన్నది తెలియజేశారు. 71:4 ప్రకారం భూగ్రహం

మీద నిర్ణీత సమయం వరకే మనిషి నివసిస్తాడు. అంటే ఒక నిర్ణీత సమయం వరకు ప్రపంచంలో పరీక్షా స్థితిలో ఉండటం, దాని తర్వాత ప్రళయ దినాన సర్వేశ్వరుడి ముందు లెక్క చెప్పుకోవడం కోసం హాజరు పరచబడటం. ఇదే జీవిత సత్యం. దీనినే మనువుతో పాటు ఇతర ప్రవక్తలు ప్రజలకు తెలియజేశారు. కానీ మానవుడు ఆ ప్రవక్తల హెచ్చరిక (warning) ను తన రికార్డు నుండి తొలగించాడు.

దాబ్బహ్ ప్రస్తావన ఖురాన్లో ఉంది. హదీసులోనూ ఉంది. కానీ రెండిటిలో దాని ప్రస్తావన భవిష్యవాణి రూపంలో మాత్రమే ఉంది. కావున దాబా గురించి ఖురాన్ వ్యాఖ్యాతల నడుమ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దాబ్బహ్ గురించి మరింత అధ్యయనం చేసిన తర్వాత ఇప్పుడు నేను ఏర్పరచుకున్న అభిప్రాయాన్ని ఈ వ్యాసంలో క్రోడీకరించాను. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ఇదే అభిప్రాయం నాకు చాలా వరకు సరైనదిగా తోస్తుంది. (అల్లాయే సర్వజ్ఞాని)

అల్లాహ్ శాసనం ప్రకారం చాలాసార్లు ఏ ప్రవక్త జాతినైనా దాని నిరాకరణ పరిణామంగా శిక్షించడం జరిగింది. కానీ ఇతర ప్రవక్తల వ్యవహారంలో సర్వేశ్వరుడి తరఫునుండి శిక్ష నిర్ణయమైనప్పుడు ప్రవక్తను విశ్వసించిన వారిని బస్తీ నుండి వెళ్లిపోండి అని చెప్పడం జరిగింది. వారు ఆ బస్తీని ఖాళీ చేసి దూర ప్రాంతానికి చేరుకున్నాక, స్థానికంగా తీవ్రమైన తుఫాను లేదా భూకంపం ద్వారా ఆ జాతిని నాశనం చేయడం జరిగేది. కానీ మనువు జాతి వ్యవహారంలో ఒక భిన్నమైన విధానాన్ని అవలంబించడం జరిగింది.

మనువు సుదీర్ఘ కాలం వరకు తన జాతికి దైవ సందేశాన్ని తెలిపాడు. కొందరు ఆయన్ని విశ్వసించినప్పటికీని అత్యధికులు ఆయనను తిరస్కరించారు. దీని తర్వాత మహిమాన్వితుడైన అల్లా మనువుకు ఒక పెద్ద ఓడను నిర్మించమని అందులో విశ్వాసులతో పాటు ఇతర జీవజాతులను జంటలుగా ఎక్కించి రవాణా చేయమని ఆదేశించాడు. అంతా అయ్యాక జనాలు ఓడలో ప్రయాణం మొదలుపెట్టాక పెద్ద వరద వచ్చింది. మీరు భూమి నుండి ఉబికింది, ఆకాశం నుండి కురిసింది. నీటి పరిమాణం ఎంతగా ఉందంటే దాని ఉపరితలం పర్వతాల అంచుల వరకు చేరుకుంది.

ఈ విభిన్న శైలి కారణంగా మనువు ఓడ భావితర మానవజాతుల కొరకు సురక్షితంగా ఉండేందుకు నేల నొదిలి పర్వతం మీదికి చేరుకుంది.

మనువు ఓడ గురించి ఖురాన్లో చెప్పబడిన మాటకు మరింత వివరణ దాబ్బహ్ గురించిన వాక్యం ద్వారా తెలుస్తుంది. ఈ వాక్యంలో ఆ పదాలు ఇలా ఉన్నాయి.

మేము వారి కొరకు భూమి నుండి ఒక దాబ్బహ్ (మానవేతర జీవి) ని తీస్తాము. అది వారితో ఇలా మాట్లాడుతుంది. "ప్రజలను మా వాక్యాలను విశ్వసించలేదు." -27:82

ఈ వాక్యంలో ప్రాచీన కాలంలో ప్రవక్తల ప్రత్యక్షతను గురించి ఆయాత్ (సూచనలు) అని చెప్పడం జరిగింది. దేవుని ప్రతి ప్రవక్త దేవుని తరపు నుంచి వచ్చిన ఒక సూచన. కానీ ప్రాచీన కాలంలో ప్రవక్తల సమకాలీనులు ప్రవక్తలను లెక్క చేయలేదు. ఈ సంఘటన గురించి ప్రస్తావన ఖురాన్లో ఈ క్రింది విధంగా ఉంది.

వారి వద్దకు ఏ దైవ ప్రవక్త వచ్చినా, వారు అతన్ని ఎగతాళే చేసేవారు. -36:30

ప్రవక్తలు దైవిక సూచనలు అవ్వడం అనేది వారి శ్రోతలకు కేవలం సైద్ధాంతిక సాక్ష్యం (theoretical evidence) వంటిది. అందుకోసమే వారు ప్రవక్తలను తిరస్కరిస్తూ ఉండేవారు. ప్రవక్త, ప్రవర్తృత్వానికి అనుకూలంగా ఒక భౌతిక సాక్షాన్ని (material evidence) ఏర్పాటు చేయాలని భగవంతుడు కోరుకున్నాడు. మనువు ఓడ అనగా దాబ్బహ్ ఇదే విధమైన భౌతిక సాక్ష్యపు స్థాయి కలిగి ఉంది.

ప్రస్తుత కాలంలో మనువు ఓడ ప్రత్యక్షమై వర్తమాన పరిభాషలో "ఓ మానవులారా! మీరు ప్రవక్త మనువును ఆయన దైవిక కార్యాచరణను తిరస్కరించారు. ఇదివరకెన్నడూ వారి ఉనికే లేదు అన్నంతగా వారిని మీరు చరిత్ర నుండి తొలగించారు. ఇప్పుడు ఆ చరిత్ర మీరు నిరాకరించడానికి వీలు లేని విధంగా మీ ముందు ప్రత్యక్షమైంది. " సైదాంతిక సాక్ష్యం ఐచ్ఛికంగా అంగీకరించే స్థాయిని కలిగి ఉండేది. కానీ భౌతిక సాక్ష్యం మటుకు తప్పని సరిగా అంగీకరింప చేసే స్థాయిని కలిగి ఉంది. ఇక మనిషికి అతను ప్రవక్తను లేదా ప్రవక్త కార్యాచరణను నిరాకరించడానికి, ఏ విధమైన ఎంపిక స్వేచ్ఛ మిగల్లేదు.

ప్రస్తుత కాలంలో మనువు ఓడ ప్రత్యక్షత దైవ ధర్మం కొరకు ఒక గొప్ప చారిత్రక సాక్ష్య స్థాయిని కలిగి ఉంది. అయితే! వింత విషయం ఏమిటంటే, ఈ వ్యవహారంలో ముస్లింల ప్రమేయం

ఏమీ లేదు. ఈ వ్యవహారం అంతా క్రైస్తవ, యూద పండితుల పరిశోధనల ఆధారంగా మానవాళి ముందు వెలుగులోకి వచ్చింది. ఎందుకంటే ఖురాన్లోనే కాక మనువు ఓడ గురించిన ప్రస్తావన బైబిల్ (old testament) లో కూడా ఉంది. అందువల్ల క్రైస్తవ, యూదపండితులకు ఇది పరిశోధనాంశం అయ్యింది. వారు ఆధునిక సాధనాలను వినియోగించి దీనిని పరిశోధించారు. తర్వాత తమ పరిశోధనల ఫలితాలను ముద్రించి  సర్వసామాన్యం చేశారు.

## ఖురాన్ బైబిల్ బోధనలలో వ్యత్యాసం

ఈ వ్యవహారంలో ఖురాన్, బైబిల్ లో గల వ్యత్యాసం ప్రస్తావించదగ్గ విషయం. బైబిల్లో మనువు ఓడ గురించి క్లుప్తంగా వివరణ వచ్చింది. కానీ ఒక విషయం మటుకు బైబిల్ లో బొత్తిగా లేదు. అదేమిటంటే, మనువు ఓడ భవిష్యత్తులో ప్రత్యక్షమవుతాదని, అది సర్వేశ్వరుడి సూచనగా నిలుస్తాదని భవిష్యవాణిగా చెప్పక పోవడం. మనువు ఓడా గురించి ఈ కోణం ఖురాన్ లో చాలా సార్లు వచ్చింది. కానీ బైబిల్ లో అసలు లేదు.

ఖురాన్ ను విశ్వసించిన వారు భవిష్యత్తులో మనువు ఓడను వెతకాలని, దానిని పరిశోధన చేసి తర్వాతి తరాలకు సత్య నిరూపణ చేయాలని ఇదొక సూచన. శాస్త్రీయ పరిశోధన జిజ్ఞాస ఉన్న వారే ఈ పని చేయగలుగుతారు. కానీ నేటి ముస్లింలలో శాస్త్రీయ జిజ్ఞాస ఏ కోశానా లేదు. వాస్తవం ఏమిటంటే, ఒకవేళ క్రైస్తవ, యూద పండితులు ఈ వ్యవహారంలో పరిశోధన జరపకపోతే బహుశా దైవ దౌత్య చరిత్రకు చెందిన వ్యవహారం గురించి జనాలకు ఇప్పటివరకు తెలిసేది కాదు.

మనువు ఓడ ప్రత్యక్షమవడం సాధారణ విషయం కాదు. ఇది ప్రళయం కంటే మునుపు ప్రళయరాకకు ప్రకటన వంటిది. ఇది సృష్టికర్త తన ప్రవక్తల ద్వారా తన అభీష్టం మేరకు అప్రమత్త పరిచిన చారిత్రక సంఘటనకు ప్రకటన. కానీ మానవుడు దీనిని పట్టించుకోలేదు. ఇది భగవంతుడి సృష్టికి, మానవ చరిత్రకు నడుమ మానవుడు స్థాపించుకున్న వ్యత్యాసాన్ని, అనగా దేవుడు నిర్ణయించిన సృష్టి ప్రణాళిక పట్ల మానవుడి నిర్లక్ష్యాన్ని అంతం చేసే ప్రకటన.

ప్రళయ దినం సత్యం సంపూర్తిగా ప్రత్యక్షమయ్యే దినం. అంతకంటే ముందు మనువు ఓడ ప్రత్యక్షత, సత్యం పాక్షికంగా బహిర్గతమయ్యే రోజు అవుతుంది. మనువు ఓడ ప్రత్యక్షత సృష్టికర్త

మానవుని కోసం నిర్ణయించిన జీవిన ప్రణాళిక, ఏదైతే ప్రవక్తల ద్వారా దాని గురించిన జ్ఞానం పంపబడిందో దానిని మానవుడు పూర్తిగా నిర్లక్ష్యపరిచాడు అన్న విషయం సూచనాత్మకంగా తెలుపుతుంది. ఈ నిర్లక్ష్యం కారణంగా అతను దానిని చరిత్ర నుండి తొలగించాడు. మనువు నావ ప్రత్యక్షత ఈ తొలగించబడ్డ చరిత్రను మళ్ళీ వెలుగులోకి తీసుకొ రావడం లాంటిది.

భద్రంగా ఉన్న దైవ గ్రంథమైన ఖురాన్ను యావత్ మానవాళి ముందు తీసుకురావడానికి ఇదే సరైన అవకాశము. ఎందుకంటే, అటు ప్రవక్తల చరిత్రను, ఇటు భగవంతుని సృష్టి ప్రణాళికను స్పష్టంగా తెలుపుతున్న ఏకైక గ్రంథం ఖురాన్ మాత్రమే. మనువు ఓడ మానవ చరిత్రకు చెందిన ఒక కోల్పోయిన అధ్యాయం మళ్లీ కనుగొనడం వంటిది. ఖురాన్, ఈ కోల్పోయిన చరిత్రకు ప్రామాణిక ప్రకటన (authentic statement).

## మనువు ఓడ - తుర్కియే

ఇదివరకు చెప్పబడినట్టు మనువు ఓడ ఇరాక్ (మెసోపటేమియా) ప్రాంతం నుంచి బయలుదేరింది. అది నలువైపులా వివిధ ప్రదేశాల వైపు వెళ్ళగలిగేది. కానీ, అది ఒక ప్రత్యేక దిశ వైపు ప్రయాణించింది. అలా ప్రయాణిస్తూ తృతీయ తూర్పు సరిహద్దుగా ఉన్న ఒక పర్వతం పైన నిలబడింది.

ఇలా ఎందుకు జరిగింది? మనువు వాడకు వివిధ ఆప్షన్స్ (options) ఉన్నాయి. కానీ అది కేవలం ఒకే ఆప్షన్ తీసుకుంది. అది తుర్కీయే పర్వతం అనే ఆప్షన్. ఇది నిస్సందేహంగా దేవుని మార్గదర్శనం వల్ల జరిగింది. ఈ వ్యవహారాన్ని యాదృచ్ఛిక సంఘటనగా తీసుకోలేము. భగవంతుని ప్రణాళిక మేరకు వెలుగులోకి వచ్చే సంఘటను మనం కచ్చితంగా చేసుకోవాలి.

ఈ వ్యవహారంపై దృష్టి పెట్టినట్లయితే, తెలిసింది ఏమిటంటే, మనువు ఓడ ద్వారా సర్వేశ్వరుడు కోరుకుంటున్న పాత్రకు, దాని ప్రత్యేక లక్షణాల కారణంగా తుర్కియే అనువైన ప్రాంతం. భవిష్యత్తులో తుర్కీయే ముస్లిం దేశం అవనుందనే విషయం అల్లాహ్కు తెలుసు. తుర్కియే, తూర్పు ప్రపంచానికి, పశ్చిమ ప్రపంచానికి నడుమన జంక్షన్ (junction) స్థాయిని కలిగి ఉందన్న విషయం కూడా అల్లాహ్కు తెలుసు.

ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వివిధ కారణాల వల్ల పెద్ద సంఖ్యలో తుర్కి వస్తారని సర్వశక్తిమంతుడైన అల్లాహ్కు తెలుసు. దీనితోపాటు ముస్లిం దేశాల సుదీర్ఘ జాబితాలో కేవలం తుర్కియే మాత్రమే మత సంకుచిత తత్వం (religious fanaticism) కలిగి ఉండదని కూడా అల్లాహ్కు తెలుసు. దీని కారణంగానే మనువు నావ పాత్ర పోషించడానికి అత్యంత అనువైన ప్రాంతం టర్కీ.

దేవుడు కోరుకుంటున్న ఈ పాత్ర ఏమిటి? అది నిస్సందేహంగా సందేశ కార్యము. అంటే, అల్లాహ్ సృష్టి ప్రణాళిక ద్వారా స్త్రీ పురుషులందరూ అప్రమత్తంగా ఉండాలి అనే ఉద్దేశంతో మనువు ఓడ ఒక చారిత్రక సాక్ష్యం (historical evidence) స్థాయిని కలిగి ఉంది. ప్రవక్త నూహ్ ద్వారా ఉద్భవించిన దైవిక ప్రణాళిక కు ఇది ఒక చారిత్రక స్మారక చిహ్నం. మనువు ఓడ ప్రత్యక్షంగా ప్రవక్త నూహ్ చరిత్రకు చెందిన భౌతిక సాక్ష్యం. పరోక్షంగా ఇది యావత్ ప్రవక్తల చరిత్రకు భౌతిక సాక్ష్యం.

మానవుల పట్ల అల్లాహ్ ప్రణాళిక ఏమిటన్నది ప్రళయ దినానికి ముందే మానవులందరి సమక్షంలో మౌన ప్రకటన జరగాలని అల్లాహ్ కోరుకుంటున్నాడు. మనువు నావ ఈ దైవిక సృష్టి ప్రణాళిక (creation plan of God) ను నిరాకరించడానికి వీలు లేని సాక్ష్యం. విభిన్న కారణాల రీత్యా ఈ సాక్ష్య నిర్వర్తనకు అన్నిటికంటే అధికంగా అనువైన ప్రదేశం తుర్కియే.

పూర్తి ప్రపంచ ముస్లింలు సార్వత్రికంగానూ, తుర్కి ముస్లింలు ప్రత్యేకంగాను ఈ దైవిక ప్రణాళికను అర్థం చేసుకోవడం అవసరం. ఈ ప్రాజెక్టు పని పూర్తి కి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ఉదాహరణకు మనువు ఓడ ప్రాంతాన్ని ఒక అత్యున్నత పర్యాటక కేంద్రం (tourist spot) గా అభివృద్ధి చేయాలి. అక్కడ అన్ని రవాణా సౌకర్యాలను కల్పించాలి. మళ్ళీ అక్కడ ఉన్నత ప్రమాణాలతో శిక్షితులైన వారిని ఉంచాలి. ఒక లైబ్రరీని కూడా ఏర్పాటు చేయాలి. అక్కడ ఖురాన్ అనువాదం వివిధ భాషలలో ఉచిత పంపిణీ కోసం కానీ లేదా అమ్మకం కోసం కానీ ఉంచాలి. మనువు నావకు సంబంధించి ప్రవక్తృత్వ మిషన్ జనాల ముందు సంతృప్తికరంగా వెలుగులోకి తెచ్చే అత్యున్నత ఏర్పాటు చేయాలి. మనువు నావ ప్రత్యక్షమైన ఈ ప్రాంతం, కేవలం ఒక ఓడ ప్రత్యక్షమైన ప్రాంతం అవ్వకూడదు. ఇది అన్ని విధాల ఆధునిక ప్రమాణాల సందేశ కార్యాలయం అవ్వాలి.

భగవంతుని సృష్టి ప్రణాళిక ప్రకారం మన భూమి పై రెండు వరదలు నిర్ణయించబడ్డాయి. ఒకటి ప్రవక్త మనువు కాలానికి చెందినది. రెండవది మానవ చరిత్ర ముగింపు అప్పుడు ఉనిలోకి వస్తుంది. మనువు ఓడ కాలానికి చెందిన మొదటి వరదకు చారిత్రక స్మారక స్థాయిని కలిగి ఉంది. రెండవ వరద మటుకు చారిత్రక రిమైండర్ (historical reminder) స్థాయిని కలిగి ఉంది.

21వ శతాబ్దపు తొలి పావు దశలో మనువు నావ (దాబ్బహ్) ప్రత్యక్షత, ఓ ప్రజలారా సంసిద్ధం అవ్వండి ఎందుకంటే చివరి తుఫాను సమయం సమీపించింది అనే వార్నింగ్.

ఈ దైవిక ప్రణాళికను అర్థం చేసుకుని, దాన్ని పరిపూర్తి చేసి, సర్వేశ్వరుడి వద్ద గొప్ప ప్రతిఫలం పొందటానికి అర్హులైన వారు అదృష్టవంతులు. వాస్తవం ఏమిటంటే, వేల సంవత్సరాల వరకు హిమపాతంలో ఖననమైన ఓడ ప్రత్యక్షమవడం, ఇస్రాఫీల్ దూత శంఖం పూరించడానికి ముందు కాలానికి చెందిన అన్నిటికంటే పెద్ద సంఘటన. ఆ తర్వాత తదుపరి సంఘటన కేవలం దూత శంఖం పూరించడమే. అది, అంతటితో ఆచరణాల దశ ముగిసిందని, దాని ప్రతిఫలం పొందే దశ ప్రారంభం వచ్చేసిందని తెలిపే చివరి ప్రకటన.

## విశ్వవ్యాప్త సందేశ కార్య (గ్లోబల్ దావాహ్ ఎంపైర్) భవిష్యవాణి

ఒక ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ఇలా సెలవిచ్చారు.

భూమిపై సర్వేశ్వరుడి  వచనం ప్రవేశించని ఏ ఇల్లు లేదా గుడారం మిగిలి ఉండదని, అది కోరిన, కొరకపోయినా చేరుతుంది. -ముస్నద్ అహ్మద్ 24215

The day will come when the verb of God will enter in every home, big or small of the globe, willingly or unwillingly.

ఈ హదీసులో భవిష్యత్తులో ఒక సమయం రానుందని, దేవుని వాక్యము భూమి మీద నివసించే పూర్తి మానవులకు చేరుకుంటుందని భవిష్యవాణి తెలపడం జరిగింది. విశ్వవ్యాప్త సందేశ కార్యం ఏదో అనిర్వచనీయ సంఘటన కాదు. ప్రకృతి నియమాల ప్రకారం ఈ సంఘటన మానవుల ద్వారా సుప్రసిద్ధ మాధ్యమాలను వినియోగించి నిర్వర్తించబడుతుంది. అంతేగాని, దైవదూతల ద్వారానో లేదా మాయాజాలం చేతనో జరగదు.

అల్లాహ్ ఏదైనా పని జరగాలని తలిస్తే, అతని తరఫునుంచి దాని కోసం అనువైన పరిస్థితులు అందించడం జరుగుతుంది. అంతేగాని ఎలాంటి ప్రకటన చేయడం జరగదు. మనిషి బుద్ధిని ఉపయోగించి, ప్రకృతి సూచనలను అర్థం చేసుకొని దానిని చేయాలనుకుంటున్న పని కోసం వినియోగించుకోవాలి. వర్షం దానికి ఒక చక్కని ఉదాహరణ. వర్షం అల్లాహ్  తరఫునుండి కురుస్తుంది. ఆ వర్షపు మౌన సందేశాన్ని వినడం, దానిని వ్యవసాయం కోసం వినియోగించుకోవడం రైతు వంతు.

సందేశ కార్య వ్యవహారం కూడా ఇంతే. నేటి కాలం పూర్తిగా నవీన కాలం. ఈ కాలంలో అల్లాహ్  వైపు ఆహ్వానించడం కోసం అనువైన అనేక వస్తువులు ఉనికిలోకి వచ్చాయి. ఉదాహరణకు మత స్వేచ్ఛ, ప్రింటింగ్ ప్రెస్, పర్యాటకంతో పాటు ఇతర ప్రయోజనాల కోసం ప్రపంచ మానవ ర రవాణా, ఎగుమతి దిగుమతులు, మోడ్రన్ కమ్యూనికేషన్, ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా, అధికారిక సౌకర్యాలు వగైరా..

ఈ విధమైన సంఘటనలు మౌనభాషలో ‘‘అల్లాహ్ను విశ్వసించే వారలారా! లేవండి. హదీసులో భవిష్యవాణిగా చెప్పబడిన విశ్వవాప్త సందేశ కార్యని (global dawah mission) కి విపరీతమైన అవకాశాలు తెరుచుకున్నాయి. ఆ అవకాశాలను వినియోగించుకోండి. వాటిని వినియోగిస్తూ సర్వేశ్వరుడి  సందేశాన్ని మానవులందరికీ చేర్చండి. భూమిపై నివసించే ఏ స్త్రీ పురుషులైనా భగవంతుడి సృష్టి ప్రణాళిక (creation plan) గురించి తెలుసుకోకుండా మిగల కూడదు.’’ అని ప్రకటిస్తున్నాయి.

ప్రాచీన కాలంలో ఏ పెద్ద పనైనా ప్రభుత్వం మద్దతు లేకుండా జరిగేది కాదు. ఎందుకంటే అవకాశాలన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉండేవి. నేటి కాలంలో అవకాశాలను (opportunities) రాజకీయ అధీనం నుండి వేరు చేయడం జరిగింది.

ప్రాచీన కాలం రాజరిక కాలమైతే, నేటి కాలం సంస్థల (institutions) వ్యవస్థల (ఆర్గనైజేషన్స్) కాలం. ఏ పనైతే అప్పట్లో ప్రభుత్వాల ద్వారా పాక్షికంగా జరిగేదో, అదంతా నేడు అత్యధిక మోతాదులో సంపూర్తిగా చేయవచ్చు. అదేవిధంగా ప్రాచీన  పొలిటికల్ ఎంపైర్ కన్నా విస్తృత స్థాయి దావా

ఎంపైర్ (సందేశ సామ్రాజ్యం) స్థాపించడం సుసాధ్యం అవుతుంది. ప్రార్థన కాలంలో పొలిటికల్ ఎంపైర్ కేవలం పరిమిత భౌగోళిక ప్రాంతంలో స్థాపించడం జరిగేది. ఆధునిక పరిస్థితులలో ఈ-ఎంపైర్ (e-empire) ఏ విధమైన అడ్డంకి లేకుండా పూర్తి భూమండలంపై స్థాపించవచ్చు. ఈ విశ్వవ్యాప్త సంభావ్యతలు కేవలం సర్వేశ్వరుడి వైపు పిలిచే నిమిత్తమే జన్మించాయి.

## ముహమ్మద్ అనుచర సమాజ కార్యాచరణ (మిషన్)

ప్రవక్త మొహమ్మద్ అనుచర సమాజ మిషన్ కేవలం ఒక్కటే. మహమ్మద్ ప్రవక్త తెచ్చిన సందేశాన్ని ప్రతి కాలంలో, ప్రతి జాతికి చేరవేస్తూ ఉండడమే ఆ మిషన్. ప్రళయం వచ్చేవరకు తరతరాలుగా దీనిని కొనసాగిస్తూ ఉండాలి. మొహమ్మద్ అనుచర సమాజపు ఏకైక మిషన్ ఇదే. ఈ సమాజంపై మోపబడిన అసలైన విధి కూడా ఇదే. ముహమ్మద్ అనుచర సమాజ ఇహపర లోకాల సౌభాగ్యం ఈ మిషన్ మీదే ఆధారపడి ఉంది. ఇది కాకుండా వారి ఇహ పర లోకాల సాఫల్యానికి, సౌభాగ్యానికి దోహదపడే మరో పని లేదు.

## నూహ్ ప్రవక్త ప్రాముఖ్యత

సర్వశక్తిమంతుడైన అల్లాహ్, మనువు నావను ఒక ఆయత్ (సూచన) స్థాయిని ఇచ్చాడని ఖురాన్లో తెలపడం జరిగింది.

ఆ నావను మేము ఒక సూచనగా చేసే వదిలిపెట్టాను. మరి హిత బోధన స్వీకరించే వాడు ఎవడైనా ఉన్నాడా? 54:15

ఈ హెచ్చరిక ఉద్దేశం రీత్యా మనువును ఎంచుకోవడం చాలా వరకు సరైనది. మనువు ప్రవక్త చరిత్రకు పూర్వకాలంలో జన్మించారు. అందువల్ల వేల ఏండ్ల వరకు స్వచ్ఛమైన చారిత్రక దృక్కోణంలో మనువు ఉనికిలో లేడని భావించడం జరుగింది.

ఇలాంటి పరిస్థితులలో బైబిల్, ఖురాన్ లో మనువు గురించి, అతని నావ గురించి ప్రస్తావన రావడం సాదాసీదా విషయం కాదు. ఇది చరిత్రలో తెలియని ఒక దశ గురించి చేసిన భవిష్యవాణి స్థాయిని కలిగి ఉంది.

ఈ దృక్కోణంలో చూసినట్లయితే ,మనువు తూఫాను, నావ ఒక చారిత్రక సంఘటనగా ఆవిష్కృతం అవ్వడం తప్పనిసరి అయింది. మానవ జీవన విశిష్టత గురించి ఖురాన్ చేసిన ప్రకటన సరైనదని, ప్రవక్తలు హెచ్చరిక చేసిన ప్రళయ దినం, దాని లెక్కలు పూర్తిగా వాస్తవాలని, దాబ్బహ్ ప్రత్యక్షత ఇదే వాస్తవానికి చెందిన మౌన ప్రకటన అని దీని ద్వారా నిరూపితం అవుతుంది.

మానవుడు మేలుకోవాల్సిన చివరి గడియ ఆసన్నమైంది. అతడు దాబ్బహ్ మౌన స్వరాన్ని వినాలి. ఖురాన్ను మళ్ళీ అధ్యయనం చేయాలి. భగవంతుడి సృష్టి ప్రణాళిక (creation plan of God) ను ముందుంచుకొని తన కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. ఎందుకంటే, మానవ చరిత్ర తన ముగింపుకు చేరుకుందని రుజువులు తెలుపుతున్నాయి.

మనిషి తనని తాను సంస్కరించుకోవడం కోసం చాలా తక్కువ సమయం మాత్రమే మిగిలింది. ఖురాన్లోని ఈ క్రింది వాక్యంలో తెలుపబడిన ఘడియకు సంసిద్ధమవడం జనాలపై తప్పనిసరి అయిపోయింది.

ఒక జాతి గడువు పూర్తి అయినప్పుడు ఒక్క గడియ కాలం కూడా, అది వెనక ముందు అవటం సంభవించదు. 7:34

## ప్రళయ ప్రకటన

భగవంతుడు భూగ్రహాన్ని (planet Earth) మానవుడు తాత్కాలికంగా బస చేయడం కోసం నిర్మించాడు. దీనికి ఒక నిర్ణీత గడువు ఉంది. భూమిలోని జీవన మద్దతు వ్యవస్థ (life support system) కూడా పరిమిత సమయం కోసం తయారు చేయబడింది.

భగవంతుడి జ్ఞానం రిత్యా, ఈ పరిమిత సమయం గడిచిన వెంటనే మానవ చరిత్ర మొదటి దశ అంతమైపోయిందని, మానవ చరిత్ర రెండవ దశ ప్రారంభమైందని తెలిపే ప్రకటనగా శంఖం పూరించబడుతుంది.

భగవంతుడి ప్రణాళిక రీత్యా దీని తర్వాత ఈ ప్రపంచాన్ని విచ్ఛిన్నం చేసి మరింత శ్రేష్టమైన ప్రపంచాన్ని నిర్మించడం జరుగుతుంది. ఆ మరో లోకంలో , కేవలం ఇహలోకంలో తమని తాము అర్హులైన అభ్యర్థులు (deserving candidate)గా నిరూపించుకున్న వారికే స్థానం లభిస్తుంది.

ప్రస్తుత ప్రపంచం అంతం కాబోతుందని మనిషికి ముందుగానే హెచ్చరించేందుకు, శంఖం పూరించడానికి ముందు “మీరు మీ తప్పులను సరిదిద్దుకోండి, మరో లోకంలో ప్రవేశానికి సంసిద్ధం అవ్వండి” అని కొన్ని సంకేతాలు ఇవ్వాలని భగవంతుడు కోరుకుంటున్నాడు.

ఈ ఉద్దేశంతో భగవంతుడు ముందుగానే అప్రమత్తపరిచే ఏర్పాటు చేశాడు. దానిని అలారం (alarm) లేదా వేకప్ కాల్ (wake up call)అనవచ్చు. ఈ వేకప్ కాల్ కు రెండు ప్రత్యేక సూచనలు ఉన్నాయి. మొదటిది ప్రకృతిలో, రెండవది చరిత్రలో. ఈ రెండు రకాల అలారంలు మ్రోగేసాయని పరిస్థితులు తెలుపుతున్నాయి. అయితే, నిశ్శబ్ద స్వరాన్ని వినగలిగే సామర్థ్యం గల వారికి మాత్రమే వీటిని వినడం సాధ్యమవుతుంది.

భూమిపై ఉన్న జీవన వనరులు (resources) వేగంగా అంతమవ్వడం ఈ ప్రకృతి అలారంకు ముఖ్యమైన ఉదాహరణ. ఈ వనరులు స్పష్టంగా చివరి హద్దు వరకు అంతమైపోవచ్చాయనో చెప్పడమే సరైనది. ఖురాన్ 15:21లో ఈ విషయం గురించి ప్రపంచంలో ఉన్న వనరులు పరిమితమైనవని, అపరిమితం కావని ముందుగానే తెలపడం జరిగింది.

ప్రస్తుత కాలంలో ప్రతి వస్తువు పరిశోధనాంశం అయినట్టు ప్రకృతి వనరులు కూడా ఎక్కువ మోతాదులో రీసెర్చ్ అవుతున్నాయి. ఈ క్రమంలో చాలా మెటీరియల్ ముద్రితమై ముందుకు వచ్చింది. ఇక్కడ మేము వాటిలో నుంచి కొన్ని పుస్తకాలను ఈ క్రింది ఉదాహరిస్తున్నాము.

1) The Limits to Growth by Donella H. Meadows, Dennis L. Meadows, Jorgen Randers Universe Books, 1972, pp. 205, printed in the USA

2) The End of Nature by Bill Mc Kibben, Anchor, 1989, pp. 195, printed in the USA

3) Beyond the Limits by Donella Meadows, Dennis Meadows, Jorgen Randers, Chelsea Green, 1992, pp. 320, printed in the USA

ప్రస్తావిత పుస్తకాలు ఇంకా అలాంటి ఇతర పుస్తకాలు ప్రకృతి వనరులు (nature resources) ప్రారంభం నుండే పరిమితంగా ఉన్నాయని తెలుపుతున్నాయి. మానవుడు ప్రత్యేకించి ప్రస్తుత

పురోగతి యుగంలో ఆ వనరులను అపరిమితంగా వినియోగించాడు. దీనిని మన పరిమిత ప్రపంచం భరించలేదు. ఇప్పుడు ఈ వనరులు ఎంతగా తరిగిపోయాయంటే, నేడు ప్రతిచోట స్థిరమైన అభివృద్ధి (sustainable development) గురించి చర్చలు జరుగుతున్నాయి. ఇది స్థిరమైన అభివృద్ధి వ్యవహారం కాదు. ఇది వనరులు తరిగి పోవటానికి సంబంధించిన అంశం.

వనరులు తరిగిపోవటం అనేది ఎంత చివరిదాకా వచ్చిందంటే, స్టీఫెన్ హాకింగ్ (Stephen Hawking) వంటి కొందరు శాస్త్రవేత్తలు మనిషి తరాలు మిగిలి ఉండాలంటే మనం అంతరిక్షంలో బస్తీ (space colonies) లు కట్టుకోవాలని సూచించారు. కానీ ఇదొక సైంటిఫిక్ జోకే గాని, ఆచరణ యోగ్యం కాదని స్పష్టం గా తెలుస్తుంది.

ప్రళయ ఘంటికల మరో కోణాన్ని చారిత్రక కోణం అనవచ్చు. ఈ చారిత్రక కోణానికి ముఖ్యమైన ఉదాహరణ మనువు ఓడ (ark of noah) ప్రత్యక్షమవ్వడం. ఇదేదో సాదాసీదా వ్యవహారం కాదు. ఇది చారిత్రక సాక్ష్యాల (historical evidences) పరిభాషలో ప్రవక్తల కార్యచరణకు ఒక ప్రతీకాత్మక ప్రకటన.

మనువు ఓడ లేదా దాబ్బహ్ మౌన భాషలో మనువుతో పాటు ఇతర ప్రవక్తలు ప్రపంచంలోకి వచ్చారని తెలుపుతుంది. కానీ మానవుడు దానిని ఎంతలా నిర్లక్ష్యం చేశాడంటే సంకలనం చేయబడిన చరిత్ర (recoded history) లో దానిని నమోదు కూడా చేయలేదు.

మనువు ఓడ లేక దాబ్బహ్ ప్రవక్త తన సమకాలీన ప్రజలకు తన మాట వినకపోతే దేవుని పట్టు లోకి వస్తారని అవగతపరిచిన చరిత్రను తెలుపుతుంది. నేడు ఈ సంఘటన ఆచరణాత్మకంగా అమలులోకి వచ్చింది. వాస్తవం ఏమిటంటే, మనువు ఓడ లేదా దాబ్బహ్ భగవంతుని సృష్టి ప్రణాళిక (creation plan)కు ప్రతీకాత్మక ప్రత్యేకత. అవి ఈ ప్రణాళికకు గురించిన ఒక సజీవ సాక్ష్యాల (living evidence) స్థాయిని కలిగి ఉన్నాయి.

## లెక్కల ఘడియ

ఖురాన్ క్రీస్తుశకం ఏడవ శతాబ్ద మొదటి త్రైమాసికంలో అవతరించింది. ఆ సమయంలో మను ఋషి లేదా నావ గతం కూడా తెలియదు, దాని భవిష్యత్తు గురించి కూడా తెలియదు.

ఖురాను అవతరించిన వెయ్యేండ్ల కంటే అధిక సమయం గడిచిన తర్వాత మనువు నావ గతం గురించి ఖురాన్ ప్రకటన సరైనదిగా నిరూపితమైంది.

అదేవిధంగా మనువు నావ  భవిష్యత్తు గురించి ఖురాన్ చేసిన ప్రకటన కూడా నిస్సందేహంగా సరైనదిగా నిరూపితం అవుతుంది. గతం గురించి ఖురాన్ ప్రకటన నిజమవ్వడం, భవిష్యత్తు గురించి కూడా ఖురాన్ తెలిపిన ప్రకటన నిజమవుతుంది అనడానికి స్వయంగా సాక్ష్యం అవుతుంది. ఒక కోణంలో ఖురాన్ ప్రామాణికత (credibility) నిరూపితమైన తర్వాత మరో కోణంలో ఖురాను ప్రామాణికత దానంతటదే నిరూపితం అవుతుంది.

వాస్తవం ఏమిటంటే, మనువు నావ ప్రత్యక్షమవడం అనేది సూచనాత్మకంగా ఒక సంపూర్ణ చరిత్ర ప్రత్యక్షమవడం వంటిది. ఇది భగవంతుడి సృష్టి ప్రణాళిక, దాని అనుగుణంగా ప్రవక్తల కార్యాచరణల ప్రామాణికతకు గురించిన ప్రామాణిక ప్రకటన. మనువు కూడా ప్రత్యక్షత మానవాళికి "ఓ ప్రజలారా! లెక్కల ఘడియ సమీపించింది. భగవంతుడి ముందు జవాబు ఇవ్వడం కోసం నిలబడక మునుపే భగవంతుడు ముందు హాజరవ్వడం కోసం సంసిద్ధం అవ్వండి" అనే సందేశాన్ని ఇస్తుంది.

మనువు నావ ప్రత్యక్షత సాదాసీదాగా ఆర్కియాలజీ (archaeology) కి చెందిన ఒక ఐటెం కాదు. అది భగవంతుని సృష్టి ప్రణాళికలో ఒక అనివార్య భాగము. దానిని సృష్టికర్త మనిషిని ఏ ఉద్దేశంతో సృష్టించాడో, చివరికి అతని భవిష్యత్తు గురించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనే విషయాలను ప్రతీకాత్మకంగా తెలుపుతుంది.

## వాక్య వివరణ

మానవ చరిత్ర ఆదం ద్వారా ప్రారంభమవుతుంది. దాని తర్వాత సుదీర్ఘ కాలం గడిచిపోయింది. ఆ తర్వాత దేవుడి ద్వారా నియమించబడిన దాసులు లేచారు. వారు ప్రవక్త స్థాయిలో మానవులను పుట్టించినవాడు మానవాళి నుంచి ఏం ఆశిస్తున్నాడు, మనిషి పరిణామం ఏమవనున్నది, సృష్టి గురించి దేవుని ప్రణాళిక ఏమిటన్నది తెలిపారు. దావత్ లేదా ప్రకటన అనే ఈ పని చాలా కాలం వరకు కొనసాగింది.

దీని తర్వాత వచ్చే రెండో దశ హెచ్చరికల దశ అనడం జరుగుతుంది. ఎందుకంటే, దానిలో రాబోయే సమయం గురించి ముందుగానే జనాలను అప్రమత్తం చేయడం జరుగుతుంది. ఈ పని మనువు ఓడ రెండవసారి ప్రత్యక్షం అవడం లేదా దాబ్బహ్ సంబంధంతో నిర్వర్తించబడాల్సి ఉండింది.

స్పష్టంగా అప్రమత్తపరిచే ఈ పని అయిపోయింది. ఇంకా ప్రళయం కంటే ముందు కాలం అంతమై మానవ చరిత్ర ముగింపు దాకా చేరుకోవడం ఎంతో దూరంలో లేదు.

దీని తర్వాత మూడవ దశ ప్రారంభం అవుతుంది. అది ఇస్రాఫీల్ అనే దైవదూత శంఖం నుండి మొదలవుతుంది. ఇస్లామీయ విశ్వాసాల ప్రకారం ఆ సమయం వచ్చేస్తే సర్వేశ్వరుడి జ్ఞానం ప్రకారం ఆచరణ గడువు ముగిసిపోతుంది. ఇక ప్రతి ఫలాల దినం వచ్చేసింది. ఆ సమయంలో ఇస్రాఫీల్ శంఖం పూరిస్తాడు, అకస్మాత్తుగా మానవ జీవితపు చివరి, శాశ్వత దశ ప్రారంభం అవుతుందన్న సమాచారం ప్రవక్త లందరూ  ఇచ్చేవారు.

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5.REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICEOF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5.THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH:PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM

**Differentiate between Islam and Muslims**

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING
I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

దైవ సందేశాన్ని దైవదాసుల వరకు చేరవేయడమే ఈ ప్రపంచంలో అత్యంత ఆవశ్యక విషయమని మనువు ప్రవక్త చరిత్ర తెలుపుతుంది. ప్రవక్తలందరూ తమ సమకాలీనులకు దైవసందేశాన్ని ఇచ్చారు. తర్వాతి కాలపు సందేశ దాతలు కూడా తమ సమకాలీనులకు ఈ వాస్తవం గురించి తెలియజేయాలి.

- మౌలానా వహీదుద్దీన్ ఖాన్

CPS International
centre for peace & spirituality
www.cpsglobal.org
info@cpsglobal.org

Goodword
www.goodwordbooks.com
info@goodwordbooks.com

ISBN: 978-93-91481-78-0
9 789391 481780